జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 11 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 34 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: షష్టి - 19:05:09 వరకు నక్షత్రంమూల - నిండా రాత్రి వరకు కరణంవణిజ - 19:05:09 వరకు పక్షంకృష్ణ యోగంవారీయన - 17:09:13 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ ప్రమాణం

న్యూఢిల్లీ,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శుక్రవారం రాజ్యసభ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ సి.పి రాధాకృష్ణన్ తన ఛాంబర్‌లో నితీష్‌కుమార్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. నితీష్‌కుమార్ హిందీలో

మిగతా1 2లో..

## పదవికి జస్టిస్ యశ్వంత్ వర్మ రాజీనామా


న్యూఢిల్లీ,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు. ఢిల్లీలోనితన నివాసంలో కాలిన నోట్ల కట్టలు దొరికిన ఘటనలో

మిగతా 2లో..



# తిప్పికొట్టాల్సిందే

- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్
- మహిళా బిల్లు, డిలిమిటేషన్ అంశాలపై చర్చ
- ఈ రెండు అంశాలపై కాంగ్రెస్ సుదీర్ఘ కసరత్తు
- రాజకీయ లబ్ధికోసంమే ప్రత్యేక సమావేశాలన్న ఖర్గే
- తెలంగాణలో డీ లిమిటేషన్.. రేవంత్ నివేదిక సమర్పణ



న్యూఢిల్లీ,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సమాలోచనలు చేసింది. ముఖ్యంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మహిళా బిల్లు, సీట్లు పెంపుదల వంటి రెండు అంశాలపై వ్యూహాత్మకంగా ఉండాలని నిర్ణయించారు. దేశ రాజధాని ఢిల్లీ ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బగేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య,

మిగతా 2లో..

## హరివంశ్ నారాయణ సింగ్‌కు మరో ఛాన్స్

- రాష్ట్రపతి కోటాలో నామినేట్ చేసిన కేంద్రం
- మరోమారు డిప్యూటి ఛైర్మన్ అయ్యే అవకాశం

న్యూఢిల్లీ,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్ కొనసాగే అవకాశముంది. అనుభవజ్ఞుడైన నాయకుడిగా, నిష్పక్షపాతంగా సభను నడిపించే సమర్థత కలిగిన వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉంది. భారత పార్లమెంట్ ఎగువసభలో అత్యంత హుందాతనం గల నేతగా పేరుగాంచిన హరివంశ్.. మరోసారి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగబోతున్నారు. మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనను నామినేట్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 80 ప్రకారం.. సాహిత్యం, శాస్త్రం, కళలు, సామాజిక సేవ వంటి రంగాల్లో విశేష

మిగతా 12లో..



## డీజీపీ ఎదుట లొంగిపోయిన కేశాలు

- మొత్తం 42 మంది ఆయుధాలతో లొంగుబాటు
- వారికి పునరావాసం కల్పిస్తామన్న శివధర్ రెడ్డి




హైదరాబాద్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టు అగ్రనేత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ డిప్యూటీ కమాండర్ సోడిమల్ల కేశాలు లొంగిపోయారు. అతనితోపాటు మొత్తం 42 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల నుంచి వచ్చి వీరంతా లొంగిపోయారు. ములుగు, భూపాలపల్లి మీదుగా పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపోతున్నట్లు ప్రకటించారు. అనంతరం సరిహద్దుల నుంచి పోలీసులు వీరిని వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు. మావోయిస్టు నేత హిడ్మా గెరిల్లాను వదిలి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీకి వెళ్లిన తర్వాత బెటాలియన్ బాధ్యతలను బడ్సే దేవాకు, కేశాలుకు అప్పగించారు. అయితే, కొన్ని రోజులు కిందటే కమాండర్ దేవా.. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగుపోయారు. ఆ తర్వాత బెటాలియన్ బాధ్యతలు నిర్వహిస్తున్న సోడిమల్ల కేశాలు సైతం తాజాగా శుక్రవారం లొంగిపోయారు. ఇతనికి సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ వంటి పేర్లున్నాయి. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు.మొత్తం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయినట్లు తెలిపారు. వీరిలో గెరిల్లా బెటాలియన్ కమాండర్ సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ ఉన్నారని వెల్లడించారు. తెలంగాణ పోలీసుల ఎదుట ఆయుధాలు,

మిగతా 12లో..

## రాష్ట్రపతి, ప్రధానులతో గవర్నర్ భేటీ

న్యూఢిల్లీ,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా శుక్రవారం ఢిల్లీలో రాష్ట్రపతి, ప్రధానులను కలుసుకున్నారు. తెలంగాణ గవర్నర్‌గా నియమితులు అయ్యాక ఆయన తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్మును కలసారు. తనను గవర్నర్‌గా నియమించి పనచేసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రధాని మోడీతో కూడా ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోడీ గవర్నర్‌కు అభినందనలు తెలిపారు.



## నేడు లేదా రేపు ఇంటర్ ఫలితాలు

హైదరాబాద్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల విడుదలపై నెల కొన్న ఉత్కంఠకు తెరపడనుంది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, రాష్ట్ర విద్యాశాఖ ఏప్రిల్ 12న ఆదివారం ఫలితాలను వెల్లడించేందుకు రంగం సిద్ధం

మిగతా 12లో..

# పట్టు కోల్పోయింది

## తిరోగమనంలో కాంగ్రెస్ పార్టీ

- తెలంగాణపై పట్టు కోల్పోయిన అధిష్ఠానం
- రేవంత్‌రెడ్డి చెప్ప చేతల్లో పీసీసీ బందీ
- పదవుల కోసం అయితే అధికార పార్టీ వీడుతానా
- మీడియాతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి వెల్లడి
- అన్నా.. నన్ను దేవుడే పంపిండు...
- మీతో కలిసి పని చేయమని చెప్పిండు
- ఎర్రవల్లిలో కేసీఆర్‌తో జీవన్ రెడ్డి భేటీ

### 20న జగిత్యాలలో భారీ బహిరంగ సభ

- ముఖ్య అతిథిగా హాజరు కానున్న కేసీఆర్
- కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకోనున్న జీవన్
- మాజీమంత్రులు కొప్పుల, ఎల్ రమణ వెల్లడి

గజ్వేల్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): కాంగ్రెస్‌ను వీడిన టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం ఖాయమైంది. శుక్రవారం ఎర్రవల్లిలో గులాబీ అధినేత కేసీఆర్ ను కలిసిని జీవన్ రెడ్డి ఏప్రిల్ 20వ తేదీన పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. కేసీఆర్ సమక్షంలో ఆయన గులాబీ కండువా కప్పుకోనున్నారు. జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరుతున్నందున జగిత్యాలలో తమ ప్రాబల్యాన్ని చాటేందుకు భారీ బహిరంగ సభ నిర్వహించాలని పార్టీ భావిస్తోంది. ఈ సమావేశానికి ప్రత్యేక అతిథిగా రావాల్సిందిగా కేసీఆర్‌ను జీవన్ రెడ్డి ఆహ్వానించారు. కాంగ్రెస్‌తో 20 ఏళ్లకుపైగా అనుబంధాన్ని తెంచుకున్న జీవన్ రెడ్డి శుక్రవారం కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని ఆయన

మిగతా 2లో..

ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పలకరించిన కేసీఆర్



గజ్వేల్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): మాజీ సీఎం కేసీఆర్‌తో భేటీ అనంతరం మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణపై పట్టు కోల్పోయిందని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు పీసీసీ చెప్పినట్లు సీఎం నడుచుకునేవారని, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిందే పీసీసీ అమలు చేస్తోందని అన్నారు. కేసీఆర్‌తో దాదాపు 5 గంటలపాటు జీవన్‌రెడ్డి సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తన విషయంలో పీసీసీ తప్పు చేసి.. ఆ నింద ఏఐసీసీపై వేస్తోందన్నారు. నాకు 14 సార్లు బీ ఫామ్ ఇచ్చారంటే.. అది నా సమర్థతతోనే. కాంగ్రెస్ పార్టీ తిరోగమనంలో పయనిస్తోంది. కాంగ్రెస్ పోవాలి.. కేసీఆర్ రావాలి అని ప్రజల్లో చర్చ మొదలైంది. త్వరలో జగిత్యాలలో సభపెట్టి బీఆర్ఎస్‌లో చేరతానని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధమైన టి.జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని కడిగిపారేశారు. కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణపై పట్టు కోల్పోయిందని పేర్కొన్న ఆయన మోసపూరిత కాంగ్రెస్ పోవాలని, కేసీఆర్ మళ్లీ రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ తిరోగమనంలో పయనిస్తోందని జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్‌తో భేటీ అయిన జీవన్ రెడ్డి ఏప్రిల్ 20న పార్టీలో చేరుతున్నానని ప్రకటించారు. కొన్నాళ్లుగా పార్టీలో జరుగుతున్న పరిణామాలతో కలత చెందాను. అందుకే.. బీఆర్ఎస్‌లో చేరి కేసీఆర్‌తో కలిసి పని చేయాలనుకుంటున్నా. నేను అధికార పార్టీలోకి వెళ్ళట్లేదు. రెండేళ్లలో 3 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు, ఇచ్చింది 17 వేల ఉద్యోగాలు. మొదటి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు అని అన్నారు.. రెండో సంవత్సరం 1 లక్ష ఉద్యోగాలు అని

మిగతా 2లో..



# నేడు ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు

- నగరంలో రెడ్ అలర్ట్ ప్రకటన
- భారీగా బందోబస్తు ఏర్పాటు

ఇస్లామాబాద్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించినా.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మాత్రం తొలగిపోలేదు. సీజ్‌ఫైర్ వేళ.. శాంతి చర్చలకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఏప్రిల్ 11న శనివారం రాజధాని ఇస్లామాబాద్‌లో ఈ చర్చలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ హై అలర్ట్‌లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వ భవనాలు, కీలక రహదారి మార్గాల వద్ద భద్రతా బలగాలు పహారా కాస్తున్నాయి. రాజధానిలోని రెడ్‌జోన్ చుట్టూ కట్టుదిట్టమైన భద్రత కొనసాగుతోంది. అక్కడ పరిమిత సంఖ్యలోనే జనసంచారం కనిపిస్తోంది. ఇస్లామాబాద్‌లో దేశ పార్లమెంట్, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, లగ్జరీ హోటళ్లు, ఎంబసీలు, విదేశీ సంస్థల కార్యాలయాలున్న ప్రాంతాన్ని రెడ్‌జోన్‌గా పిలుస్తారు. ఈ చర్చల నేపథ్యంలో గురువారం, శుక్రవారం ఇస్లామాబాద్‌లో

మిగతా 12లో..

## పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం

- వారికంటిన బురదను మాకు అంటించే ప్రయత్నం
- సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

ఖమ్మం,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): ప్రతిపక్షానికి చెందిన కొంతమంది వారికి అంటిన బురదని అధికార పార్టీకీ, అధికార పార్టీ నాయకులకు అంటించాలని చూస్తున్నారని ఎవరు ఎన్ని కారుకూతలు

మిగతా 12లో..

## ఆటోలో యువకుడి మృతదేహం

ఉరేసుకున్నట్లుగా రాడ్‌కు శవం
తమ కొడుకును హత్య చేశారని కుటుంబీకుల ఆరోపణ
అనుమానాస్పద మృతిగా పోలీసుల దర్యాప్తు

సూర్యాపేట,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల పరిధిలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటన స్థానికంగా కలకలం రేపింది. రత్నావత్ మణి భార్గవ్ అనే యువకుడు

మిగతా 12లో..

# సంపాదకీయం

## సమాజ రుగ్మతలపైనా చర్చించాలి !

భారతదేశం స్వాతంత్ర్యం సముపార్జించి 80వ ఏట అడుగిడబోతున్నాం. సాధించిన విజయాలకన్నా అపజయాలే ఎక్కువగా చర్చించుకోవాలి. దేశంలో నేటికి సరైన విద్యావైద్యం అందడం లేదు. పేదలు పేదలుగానే జీవిస్తున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. విద్య డబ్బున్న వారికే అందుబాటులో ఉంది. విద్యకోసం మధ్యతరగతి, పేదలు అప్పులు చేయాల్సి వస్తోంది. సరైతన వైద్యం అందుబాటులోకి రావడం లేదు. కనీసం జిల్లాకో మంచి కార్పోరేట్ తరహా ఆస్పత్రి కట్టలేకపోయారు. ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు వేలకోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వాలు సొంతంగా ఆస్పత్రులను నిర్మించలేక పోతున్నాయి. అన్నింటికి మించి గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా వాడేస్తున్నారు. అత్యాచారాలకు లెక్కేలేదు. మహిళల భద్రత డొల్ల అని చెప్పకతప్పదు. అమ్మాయిల అపహరణ కేసులు పెరుగుతున్నాయి. సమాజాన్ని పట్టిపపీడిస్తున్న ఈ సమస్యలపై నిరంతరం చర్చించాలి. నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో మహిళల రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించేందుకు, ఆమోదిం చేందుకు ఏప్రిల్ 16న పార్లమెంటు సమావేశం కానుంది. దీనికి చట్టబద్దత కల్పించడం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. దీంతో ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ల క ల సాకారం కానుంది. 2029 ఎన్నికల నుంచి ఇది అమల్లోకి రానుంది. భారత్‌లోని కోట్లాది మహిళల ఆకాంక్షలకు ఇది ప్రతిబింబంగా చూడాలి. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమి స్తుందనే మన సుదీర్ఘ నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనం. దేశ జనాభాలో దాదాపు సగం మంది మహిళలే ఉన్నా వారికి ఇన్నాళ్లూ చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం దక్కలేదు. ఈ దేశానికి వారు అందిస్తున్న సేవలు అపారమైనవే కాదు... అమూల్యమైనవి. కూడా. అయినా ఇంకా చిన్నచూపు చూస్తూనే ఉన్నారు. పిల్లను క నే యంత్రాలుగా భావిస్తున్నారు. నిజానికి ప్రతిరంగంలోనూ మహిళలు సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు ఎందరో దిక్సూచిగా నిలిచారు. శాస్త్ర, సాంకేతిక రంగాల నుంచి ఔత్సాహిక పారిశ్రామిక రంగం వరకు, క్రీడల నుంచి రక్షణ బలగాల వరకు, సంగీతం నుంచి లలితకళల వరకు దేశాభివృద్ధిలో మహిళలే అగ్రగామిగా ఉన్నారు. కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు స్త్రీ సాధికారత దిశగా అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి. చదువుకునేందుకు విస్తృతంగా పెరిగిన అవకాశాలు, మెరుగైన ఆరోగ్య సేవలు, విస్తరించిన ఆర్థిక సమ్మిళితత్వం, అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక అవసరాలు..ఆర్థిక, సామాజిక కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని విస్తృతం చేశాయి. అయినప్పటికీ.. సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్రకు అనుగుణంగా రాజకీయ రంగంలో, శాసనసభల్లో వారికి తగు ప్రాతినిధ్యం లభించలేదు. ఇది దురదృష్టకరం అని చెప్పుకోవాలి. దాదాపు 80 ఏళ్ల స్వాతంత్ర్యానంతరం ఇప్పుడు ఈ కల సాకారం కాబోతున్నది. పరిపాలనలో, నిర్ణయాధికారంలో మహిళలు భాగస్వాములైతే.. వారిదైన ఆలోచనలనూ, అనుభవాలనూ జోడించడం ద్వారా ప్రజోపయోగ చర్చలు, పాలనా సామర్థ్యం మరింత మెరుగవు తాయనడంలో సందేహం లేదు. రిజర్వేషన్ల బల్లు ఆఆమోదం దక్కాక రానున్న అంటే... 2029లో లోక్‌సభ, వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగే నాటికి మహిళా రిజర్వేషన్లను అమలుచేయడం ఇక అనివార్యం కానుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళలకు దక్కాల్సిన ప్రాధాన్యాన్ని అందించేందుకు గత ప్రభుత్వాలు కూడా దశాబ్దాలుగా తమవంతు ప్రయత్నం చేస్తూ వచ్చాయి. కమిటీలు ఏర్పాటయ్యాయి. ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టారు. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. అయినప్పటికీ... చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. ఈ ఏకాభిప్రాయ స్ఫూర్తితోనే 2023 సెప్టెంబరులో నారీ శక్తి వందన్ అధీనియంను పార్లమెంటు ఆమోదించింది. భారత చరిత్రలో ఇదో సువర్ణాధ్యాయంగా చెప్పుకోవాలి. మహిళలను శక్తివంతంగా ఎదగడానికి ఇదో ప్రయత్నంగా చూడాలి. వారికి సమున్నత గౌరవం ఇచ్చే చర్యగా భావించాలి. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ అవకాశం మన రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనంగా చూడాలి. ఓ రకంగా ప్రపంచ దేశాలతో పోలిస్తే మనం ఎంతో ముందున్నామని చెప్పుకోవాలి. ఆచరణాత్మక రూపంలో సమానత్వానికి ప్రాతినిధ్యం ఉన్న సమాజాన్ని నిర్మించాలన్న మన రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రయత్నం నిజంగా అభినందించదగ్గదే. శాసనవ్యవస్థల్లో మహిళల పాత్రను బలోపేతం చేయడం అంటే వారిని మనం గౌరవించుకోవడమే. వారి శక్తిని దేశానికి ఉపయోగించడమే అవుతుంది. ఒక ఇంటిని ఎలా అయితే మహిళ నిర్మిస్తుందో, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రతి మహిళకు సమాన భాగస్వామ్యాన్ని అందించే సమాజాన్ని నిర్మించడంలో మనమంతా అవకాశం ఇవ్వాలి. నిజానికి ఇది ఎప్పుడో జరగాల్సిన సత్కార్యం. మహిళల ప్రాతినిధ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఇప్పటికే జాప్యం జరిగింది. శాసన వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని దశాబ్దాల కిందటే గుర్తించినా అడుగు ముందుకు వేయలేదు. ఈ అంశంపై చర్చించారు తప్ప చట్టం చేయలేదు. జనాభాలో సగ భాగంగా ఉన్న వారి ఆకాంక్షలను మన శాసన వ్యవస్థలు ప్రతిబింబించాల్సిన అవసరం ఉ ంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు లభించే ఆమోదంలో విస్తృత ఏకాభిప్రాయం ముఖ్యం. ఇక్కడ శశభిషలకు తావు లేకుండా ఏకగ్రీవంగా పార్లమెంట్ దీనిని ఆమోదించి తీరాలి. జాతీయ ప్రయోజనాలే పరమావధి అన్న సంకల్పంతో ముందుకు సాగాలి. భారతీయ మహిళల కోసం చేపడుతున్న ఈ ముఖ్యమైన కార్యక్రమానికి మద్దతు అందించాల్సి బాధ్యత అన్న పార్టీలకు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో దేశాన్ని పట్టిపీడిస్తున్న కొన్న రుగ్మతలనైనా రూపుమాపేందుకు చర్చించాలి. దేశంలో వేళ్లూనుకు పోయిన కులవ్యవస్తపై చర్చంచాలి. కులాల వారీగా రిజర్వేషన్లు అనేవి ఉన్నా..కులాల ఉమ్ములాటలు ఆగడం లేదు. దేశ ప్రజలంతా సమానమే అన్న భావన రావాలంటే కుల వ్యవస్థను కూకటివేళ్లతో పెరికివేయాలి. ఈ విషయంపైనా ఇటీవల పలువురు ప్రముఖులు చర్చ లేవనెత్తారు. రాజకీయ పార్టీలు దూరదృష్టితో ఆలోచిస్తే..ఇదేమంత పెద్ద సమస్య కాబోదు.

### గడ్డిపోతారం పారిశ్రామిక వాడలో అగ్నిప్రమాదం

సంగారెడ్డి,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. న్యూట్రల్ రసాయన పరిశ్రమలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. భారీ అగ్ని కీలలకు పరిశ్రమ చుట్టుపక్కల మొత్తం దట్టమైన పొగ అలుముకుంది. స్థానికుల సమాచారంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకున్నారు. ఫైరిరజన్లతో మంటలను అదుపు చేసేందుకు ÷ర్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో పలువురు కార్మికులు ఫ్యాక్టరీలో ఉన్నట్లు తెలుస్తోంది. కొంత మంది అక్కడి నుంచి తప్పించుకోగా.. మరికొంతమంది ఇంకా పరిశ్రమలోనే ఉన్నట్లు సమాచారం. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ అగ్నిప్రమాదం జరిగి ఉంటుందని పలువురు కార్మికులు, స్థానికులు చెబుతున్నారు. అయితే, పలు రకాల రసాయనాల నిల్వలు అక్కడ ఉండడంతో ప్రమాద తీవ్రత పెరిగినట్లు అంటున్నారు. కాగా, ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# తిప్పికొట్టాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు. 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు. కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ అఖిల భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది. సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ , పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తమ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తుందని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

## 20న జగిత్యాలలో భారీ బహిరంగ సభ

మొదటిపేజీ తరువాయి..

నివాసంలో కలిశారు. తన బృందంతో కలిసి వచ్చిన జీవన్ రెడ్డికి గులబీ బాస్ ఆత్మీయంగా ఆళింగనం చేసుకున్నారు. జీవన్ రెడ్డి బృందంతో కలిసి లంచ్ చేసిన కేసీఆర్ అనంతరం.. పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి పార్టీలో సముచిత ప్రాధాన్యం ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రావాలని జీవన్ రెడ్డి ఆహ్వానించగా గులాబీ అధినేత సానుకూలంగా స్పందించారని సమాచారం. బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు టి. జీవన్ రెడ్డికి ముహూర్తం ఖరారు అయింది. ఏప్రిల్ 20వ తేదీన జగిత్యాల వేదికగా బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ నిర్వహిస్తుందని ఆ పార్టీ నేత కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు. ఈ సభలో బీఆర్ఎస్ పార్టీలో జీవన్ రెడ్డి చేరతారని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌తో కొప్పుల ఈశ్వర్, ఎల్ రమణ సమావేశమయ్యారు. అనంతరం వీరు విలేకర్లతో మాట్లాడుతూ.. కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో జీవన్ రెడ్డి చేరతారని తెలిపారు. ఈ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు శనివారం జగిత్యాలలో స్థలాన్ని పరిశీలిస్తామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో రైతు సమస్యలతో పాటు ప్రజా సమస్యలపై ఈ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు వివరించారు. బీఆర్ఎస్ ప్లీనరీ సభకి ముందే పార్టీలో చేరికలు ఉంటాయన్నారు. కేసీఆర్‌తో కలిసి పని చేయడానికి జీవన్ రెడ్డి ముందుకు వచ్చారని చెప్పారు. పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తామని జీవన్ రెడ్డికి కేసీఆర్ హామీ ఇచ్చారని ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. ప్రజాక్షేత్రంలోకి రానున్నారని ఆ పార్టీ నేత ఎల్.రమణ వెల్లడించారు. ప్రజా సమస్యలపై ఇకపై నిరంతరంగా పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇకపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడతామని ఎల్ రమణ తెలిపారు.



# పట్టు కోల్పోయింది

మొదటిపేజీ తరువాయి..

అన్నారు, ఏమైంది?' అని జీవన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. పదవుల కోసమే బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లాలంటే తాను ఆరోజే వెళ్ళేవాడినని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చనందుకు, వెళ్తున్నానో మీకే తెలియాలంటూ కాంగ్రెస్ నేతలకు చురకలు అంటించారు. మిగిలిన రెండున్నరేళ్లు అయినా కాంగ్రెస్ సర్కార్ బాగా పని చేయాలని తాను కోరుకుంటున్నట్లు జీవన్ రెడ్డి చెప్పారు. జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను పలకరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ' ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.' తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన



ప్రజల పక్షాన పోరాడేందుకు తాను బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లేందుకు నిర్ణయించుకున్నానని జీవన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌తో 20 ఏళ్లకుపైగా అనుబంధాన్ని తెంచుకున్న జీవన్ రెడ్డి శుక్రవారం కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. తన బృందంతో కలిసి వచ్చిన జీవన్ రెడ్డికి గులబీ బాస్ ఆత్మీయంగా ఆళింగనం చేసుకున్నారు. జీవన్ రెడ్డి బృందంతో కలిసి లంచ్ చేసిన కేసీఆర్ అనంతరం.. పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి పార్టీలో సముచిత ప్రాధాన్యం ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రావాలని జీవన్ రెడ్డి ఆహ్వానించగా గులాబీ అధినేత సానుకూలంగా స్పందించారని సమాచారం. అధికార పార్టీ నుంచి ప్రతిపక్షంలోకి ఎందుకు అన్నా.. నన్ను దేవుడే పంపిండు. మీతో కలిసి పని చేయమని' అంటూ కేసీఆర్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన జీవన్ రెడ్డి , కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కేసీఆర్‌ను కలిసినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు. తాజా రాజకీయాలు, కాంగ్రెస్ తీరును ఆయన కెసిఆర్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి తొలిసారి వచ్చిన జీవన్ రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్లకైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది' అంటూ మనసులోని మాటను వ్యక్తం చేశారు. ఈ సంద్భంగా జీవన్‌రెడ్డిని కేసీఆర్ సన్మానించారు. జీవన్ రెడ్డి కూడా కెసిఆర్‌కు శాలువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉండి, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం, కేసీఆర్‌ను 'అన్నా' అని సంబోధిస్తూ భావోద్వేగానికి లోనవ్వడం చూస్తుంటే.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించబోతున్నాయని స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ఈ చేరిక ఒక పెద్ద ఊతమివ్వనుంది.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి

ఖమ్మం,ఏప్రిల్10(ప్రజాజ్యోతి):ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కారేపల్లి ఎంఈఓ జయరాజు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని బొక్కలతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఎంఈఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉ పాధ్యాయులచే నాణ్యమైన విద్యా బోధన ఉంటుందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరం నుండి 21 రకాల వస్తువులతో కూడిన కిట్ ను విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. అదేవిధంగా అల్పాహారం కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాటలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు, కోమట్ల గూడెం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శారద, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంగిలాల్ ఉపాధ్యాయులు రజిని కుమారి శుకృ,ఎమ్మార్సీ సిబ్బంది మోతిలాల్, విజయ్, కుమార్,పరమేష్,రాములు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి, రాజ్యసభ నేత జెపి నడ్డా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌లు హాజరయ్యారు. అలాగే జెడియు నేత, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజరు కుమార్ ఝా, కాంగ్రెస్ నేత జైరాం రమేష్, బిజెపి ఎంపి మాజీ కేంద్రమంత్రి అయిన రాజీవ్ ప్రతాప్ రూడీ తదితరులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్‌డిఏ తదుపరి బీహార్ సిఎం ఎవరనేది త్వరలోనే వెల్లడించనుంది. బహుశా ఏప్రిల్ 14న కొత్త ముఖ్యమంత్రిని ఎన్‌డిఏ ఎన్నుకునే అవకాశం ఉంది.

## పదవికి జస్టిస్ యశ్వంత్ వర్మ రాజీనామా

మొదటిపేజీ తరువాయి..



ఆయనను తొలగించేందుకు అభిశంసన ప్రక్రియకు ప్రయత్నాలు జరుగుతు న్నాయి. ఈ నేపథ్యంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది. గతేడాది మార్చి 14న ఢిల్లీ హైకోర్టు జడ్జిగా ఉన్న సమయంలో జస్టిస్ వర్మ నివాసంలో భారీగా నోట్ల కట్టలు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీని ఫలితంగా 2025 జులైలో లోక్‌సభలో 145 మంది, రాజ్యసభలో 63 మంది ఎంపీలు ఆయనపై అభిశంసన తీర్మానానికి నోటీసులు ఇచ్చారు. దీంతో లోక్‌సభ స్పీకర్ ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఏర్పాటును జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, ఆయన పిటిషన్‌ను జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. అంతకుముందు సుప్రీంకోర్టు అంతర్గత కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేసినా ఆయనకు చుక్కెదురైన విషయం తెలిసిందే. దీంతో ఇక లాభం లేదనుకుని ఆయన రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
**ఫారం - VI**
(చట్టం 30/2013లోని సెక్షన్ 11(1) మరియు నియమము 19లోని నియమము(1) ప్రకారం)
**(ప్రాథమిక నోటిఫికేషన్)**

జిల్లా కలెక్టర్ గారి కార్యాలయ — తేది:08-04-2026
ఫైల్ నెం.జి1/787/2025
రెవిన్యూ డివిజనల్ అధికారి ఫైల్ నెం.ఇ/842/2026 — తేది:16-03-2026

తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, జగిత్యాల గారు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చెప్యాల్ గ్రామ పరిధిలో గల ఈ దిగువ షెడ్యూల్ నందు చూపబడిన భూమి విస్తీర్ణం (2.11) గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థమై ఈ దిగువ నిర్దిష్టపరచిన ప్రజోపయోగ నిమిత్తము అనగా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ప్యాకేజి-III క్రింద డి1 ప్రధాన కాలువ కి.మీ. (4.000-4.300)ల నిర్మాణ పనులకు గాను చెప్యాల్ గ్రామం యందు భూసేకరణ అవసరమున్నదని భావిస్తున్నారు.

సదరు భూసేకరణ చట్టంలోని సెక్షన్ 10ఎ(బి) క్రింద ఇవ్వబడిన అధికారాల అమలులో తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వు నెం. యం.యస్.47 ఐ&సిఏడి (ఎల్ఏ ఆర్ & ఆర్/ఏ2) శాఖ, తేది: 25.07.2017 ద్వారా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ప్యాకేజి-IIIను భూసేకరణ చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013)లోని చాప్టర్ II & IIIలలో నిబంధనల నుండి మినహాయింపు ఇవ్వబడింది. ఈ భూసేకరణ కూడా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ క్రింద వస్తోంది కాబట్టి, ప్రస్తుత భూసేకరణకు, భూసేకరణ చట్టం 2013 (కేంద్ర చట్టం 30/2013) లోని చాప్టర్ II & III లలో నిబంధనల విధానాన్ని అనుసరించవలసిన అవసరం లేదు.

షెడ్యూల్
గ్రామము: చెప్యాల్ — మండలం: కొడిమ్యాల — జిల్లా: జగిత్యాల
డి1 ప్రధాన కాలువ కి.మీ. (4.000-4.300)

| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | పేరు చిరునామా, భూమికి సంబంధించిన వారి వివరములు/ పట్టాదారు | దిశలు తూ | ప | ఉ | ద | కట్టడాలు / చెట్లు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | 56 | పట్టా | ఖుష్కి | 0.115 | ఎండి.భాజాభి భర్త నాసర్ | 50 | 49 | 57 | 49 | లేవు |
| 2 | 56 | పట్టా | ఖుష్కి | 0.12 | ఎండి. రంజాన్బీ | 50 | 49 | 57 | 49 | లేవు |
| 3 | 56 /ఈ | పట్టా | ఖుష్కి | 0.165 | దయ్యాల రాజమల్లు తండ్రి నర్సయ్య | 50 | 49 | 57 | 49 | లేవు |
| 4 | 56 /ఏ | పట్టా | ఖుష్కి | 0.13 | ఎండి వాలీ మహ్మద్ తండ్రి రసూల్ | 50 | 49 | 57 | 49 | లేవు |
| 5 | 57 /స | పట్టా | ఖుష్కి | 0.09 | బొమ్మన గోపాల్‌రావు తండ్రి తిరుపతిరావు | 56 | 61 | 58 | 49 | లేవు |
| 6 | 57 /అం | పట్టా | ఖుష్కి | | వల్లకొండ శ్రీధర్ తండ్రి రాములు | 56 | 61 | 58 | 49 | లేవు |
| 7 | 57 /ఈ | పట్టా | ఖుష్కి | | వల్లకొండ పుండరీకం | 56 | 61 | 58 | 49 | లేవు |
| 8 | 57 /ఒ | పట్టా | ఖుష్కి | 0.22 | వల్లకొండ లక్ష్మి భర్త విట్టల్ | 56 | 61 | 58 | 49 | లేవు |
| 9 | 57 /క | పట్టా | ఖుష్కి | | వల్లకొండ బుచ్చిరాం | 56 | 61 | 58 | 49 | లేవు |
| 10 | | ప్రభుత్వ | ఖుష్కి | 0.07 | పిడబ్ల్యుడి రోడ్డు | 56 | 61 | 58 | 49 | లేవు |
| మొత్తం విస్తీర్ణం | | | | 2.11 | | | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013, (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూ యజమానులకు తెలియజేయుటకు గాను నోటిఫికేషన్ జారీ చేయనైనది. భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, జగిత్యాల మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, జగిత్యాల వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ పనివేళలో తనిఖీ చేసుకోవచ్చును.

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, జగిత్యాల గారు రెవెన్యూ డివిజనల్ అధికారి, జగిత్యాల గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధిత సెక్షన్ -12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదేని ప్రదేశంలో ప్రవేశించి సర్వే జరిపి భూకొలతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వడానికి లేదా భూ స్వరూపం తెలుసుకొనుటకు బోర్ చేయడానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.

సదరు సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, జగిత్యాల గారి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి ఆ నోటిఫికేషన్‌లో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి కొనుగోలు / అమ్మకాలు / తాకట్టుకు సంబంధించిన చర్యలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయనైనది.

ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అనంతరం పైన చూపిన భూములలో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైన భూసేకరణపై సెక్షన్-15(1) ప్రకారం అభ్యంతరాలు ఉన్నచో, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలో జిల్లా కలెక్టర్, జగిత్యాల మరియు భూసేకరణ అధికారి / రెవిన్యూ డివిజనల్ అధికారి, జగిత్యాల గారి ముందు వారి అభ్యంతరాలను వ్రాతపూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి, జగిత్యాల — సం/- అదనపు కలెక్టర్ జగిత్యాల — సం/- జిల్లా కలెక్టర్ జగిత్యాల

DIPR RO.No.39/LA/PP/Advt/Pub/2026-27

## ఖానాపూర్ మండల వాసికి 64వెల సీఎంఆర్ చెక్ పంపిణి

**- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలానికి చెందిన హసీనా బేగం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందారు ఈ మేర కు సీఎం సహాయ నిధి నుండి 64 వేల రూపాయల చెక్కు ను ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ క్యాంపు కార్యాలయంలో బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు బడుగు బలహీన వర్గాల ఆరోగ్య సహాయానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదపడుతుందని ప్రజా ప్రభుత్వం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఏదో రకంగా సేవలందించడం ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులువెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.

## సోనాల మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం



**సోనాల ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి :** ఈరోజు సోనాల మండల కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశానికి మండల కోఆర్డినేటర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్యాల కరుణాకర్ మరియు కోఆర్డినేటర్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బద్దం పురుషోత్తం రెడ్డి గార్లు హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ ఏజెంట్ల నియామకం, సమావేశంలో చర్చించడం జరిగింది. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా పాలన ఫలాలు పేద ప్రజలకు ప్రతి గ్రామంలో అందే విధంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల పోతన్న, గుడాల అనీష్, గుడాల శేఖర్, రామాయి రాము, లోలపు పోశెట్టి, తుల అజయ్, షేక్ మహమూద్, అమృత్ పాటిల్, రాందాస్, శ్రీనివాసులు పాల్గొన్నారు

## అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన



**జన్నారం, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) :** అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల ఫైర్ అధికారి దేవనంది శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున మండల కేంద్రంలోని హరిహర భారత్ గ్యాస్ గోదాం నందు వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఫైర్ అధికారి శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫైర్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ గోదాం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి చెత్త లేకుండా చూసుకోవాలని, అలాగే వినియోగదారులు గ్యాస్ గోదాములకు వచ్చే సమయంలో సెల్ ఫోన్ మాడకూడదని,పొగ త్రాగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. రాత్రి వేళల్లో గోదాం పరిసర ప్రాంతాల్లో వ్యవసాయదారులు గాని, ఇతరులు గాని, నిప్పు పెట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది కళ్యాణ్,భారత్ గ్యాస్ మేనేజర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌పై రైతులకు అవగాహన



**జన్నారం, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల జన్నారం క్లస్టర్ లోని పొనకల్ రైతు వేదికలో శుక్రవారం రోజున జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పై జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని సురేఖ రైతులకు అవగాహన కల్పించారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కు ఎన్నుకోబడిన చింతలపల్లి, లింగయ్య పల్లె ,ధర్మారం గ్రామాలకు చెందిన 125 మంది రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయనాల వినియోగాన్ని తగ్గించి సహజ పద్ధతిలో సాగు చేయడం వల్ల రైతులు అధిక లాభాలు పొందవచ్చు అని తెలిపారు. పచ్చి రొట్టె ఎరువులు వేసుకోవాలని, జీవామృతం, గోమూత్రం, వర్మీ కంపోస్టు వంటి సహజ ఎరువులను వాడాలని అన్నారు. చేయడం వలన నేల ఆరోగ్యము మరియు సార వంతం పెరుగుతుందని వివరించారు. కావున రైతులు సహజ ఎరువులు వాడాలని దాని వలన అధిక లాభాలు పొందవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణ, మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్,మల్యాల త్రిసంధ్య, దివ్య, లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## జన్నారం మండల తహసీల్దార్‌గా బక్కయ్య



**జన్నారం, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల నూతన తహసీల్దారుగా జి బక్కయ్య శుక్రవారం రోజున బాధ్యతలు చేపట్టారు.గతంలో పనిచేసిన తహసీల్దార్ రాజా మనోహర్ రెడ్డి పదవీ విరమణ చేసిన తర్వాత డిప్యూటీ తహశీల్దార్ రామ్మోహన్ ఇంచార్జి తహశీల్దార్ గా విధులు నిర్వహించారు.అసిఫాబాద్ లో తహశీల్దార్ గా విధులు నిర్వర్తించిన జి బక్కయ్య శుక్రవారం రోజున జన్నారం మండల తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.నూతనంగా భాద్యతలు చేపట్టిన తహశీల్దార్ బక్కయ్య కు డిప్యూటీ తహశీల్దార్ రామ్మోహన్,ఆర్.ఐ భాను చందర్, గంగ రాజు సిబ్బంది స్వాగతం పలికారు.

# ఆదివాసి గ్రామంలో వెల్లి విరిసిన ఐక్యత 62 కుటుంబాల ఆడపడుచుల ఉదారత

**నేరడిగొండ, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) :** ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో తమకు సాటిలేరని నిరూపించారు ఆ గ్రామ ఆడబిడ్డలు. ఆడంబరాలకు పోకుండా, తోటి సోదరి వివాహానికి ఆర్థికంగా అండగా నిలిచి తమ ఉదారతను చాటుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని మంగళ్ మోట తర్నం(బి) గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా అందరి ప్రశంసలు అందుకుంటోంది.

**వివరాల్లోకి వెళ్తే..మంగళ్ మోట తర్నం(బి) :** గ్రామానికి చెందిన పెందుర్ కిషన్ కుమార్తె పెందుర్ హారిక వివాహం నిశ్చయమైంది. పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్న గ్రామ ఆడపడుచులు అద్భుతమైన నిర్ణయం తీసుకున్నారు. ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాల ప్రకారం, వివాహాల్లో కట్నకానుకల వేధింపులు లేనప్పటికీ.. పెళ్లి ఖర్చుల కోసం ఆ కుటుంబం ఇబ్బంది పడకూడదని వారు భావించారు.

**పొదుపు సొమ్ముతో ఆర్థిక సాయం :** గ్రామంలోని 62 కుటుంబాలకు చెందిన ఆడపడుచులు అందరూ ఏకమై, తాము దాచుకున్న పొదుపు సొమ్ము నుంచి రూ. 42,551 సేకరించారు. ఆ మొత్తాన్ని పెళ్లికూతురు కుటుంబానికి అందజేసి తమ ఐక్యమత్యాన్ని, మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ కుంరం భీంరావ్, దేవారి పెందుర్



మారుతి, మహాజన్ సిడం శ్యారావ్, సర్పంచ్ అల్లూరి నీరాజ శివరెడ్డి, ఉప సర్పంచ్ జుగ్నాక్ నాందేవ్ పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామ పెద్దలు: కుంరం గంగారాం, అత్రం ఈశ్వర్ (మాజీ ఉప సర్పంచ్) తోడసం మన్కు, సిడం గంగారాం, కుంరం అమృత్ రావు, కుంరం తుల్సిరం, పెందూర్ భాపురావు, మెస్రం లింగు, కుంరం రామారావు, మడవి తుకారాం, జగ్నక్ నందేవ్, మెస్రం ప్రవీణ్, తొడసం రవి, పెందుర్ సుంగు, కుంరం లక్ష్మణ్ తదితరులు పాల్గొని ఆడబిడ్డల చొరవను అభినందించారు.

## పురుగు మందుల, ఎరువుల డీలర్లు ప్రభుత్వ నిబంధనలను కఠినంగా పాటించాలి

**- నిర్దేశాలను ఉల్లంఘించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాం**
**- జిల్లా వ్యవసాయ అధికారి బోర్కుట్ వెంకట్:బివి**
**- సిర్పూర్(టి) వ్యవసాయ అధికారి భూక్య గిరీష్:బి**



**ఏప్రిల్ 10, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని అగ్రికల్చర్ కార్యాలయంలో వ్యవసాయ అధికారి భూక్య గిరీష్ అధ్యక్షతన పురుగుమందులు,ఎరువుల డీలర్లకు ఏర్పాటు చేసినసమావేశానికి జిల్లా వ్యవసాయ అధికారి బోర్కుట్ వెంకట్ ముఖ్యఅతిథిగా పాల్గొని అగ్రికల్చర్ ఆఫీసర్ గిరీష్ తో కలిసి మాట్లాడుతూ.. ఫర్టిలైజర్ షాప్ యజమానులు పారాక్వాట్,గ్లైఫోసిట్, హెర్బిసైడ్లు, పేస్టిసైడ్లు, నాన్ బీటి పత్తి నిషేధిత విత్తనాలను అమ్మ కూడదని అన్నారు.

ప్రభుత్వ నిబంధనలను కఠినంగా పాటించాలని సూచించారు. అదేవిధంగా రికార్డుల నిర్వహణ,కొత్త స్టాక్ రిజిస్టర్లు,బిల్లు పుస్త కాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాట్‌లో నిర్వహించాలని అన్నారు. యూరియాను కేవలం అధికారిక ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ వార మాత్రమే అమ్మలని సూచించారు.పారదర్శ కత జవాబుదారితనం అని నిర్దేశాలను ఉల్లంఘించినట్లయితే సంబంధిత డీలర్లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫర్టిలైజర్ డీలర్లు రైతుల ప్రయో జనాల కోసం వ్యవసాయ ఇన్ పుట్ సరఫరాలో సమగ్రతను కాపాడడానికి వ్యవసాయ శాఖతో సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఫెర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు.

## కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధం





**- వాసిరెడ్డి సీతారామయ్య, అధ్యక్షుడు, ఏఐటీయూసీ**

**మంచిర్యాల, 10 ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** సింగరేణి కార్మికుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మెకు పిలుపునిస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు, వేజ్ బోర్డ్ శాశ్వత సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య హెచ్చరించారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ సీహెచ్‌పీలో శుక్రవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏప్రిల్ నెలలోనే సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మె అనివార్యం అవుతుందని తెలిపారు.

సేవ్ సింగరేణి జాతకు కార్మికులు విశేషంగా మద్దతు తెలిపారని, కొత్తగూడెంలో జరిగిన మహా ధర్నా కార్యక్రమాన్ని వేలాదిమంది కార్మికులు విజయవంతం చేసినందుకు వారికి ఏఐటీయూసీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో కార్మికుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఏసీబీ విచారణ పేరుతో నిలిపివేసిన మెడికల్ బోర్డును వెంటనే నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన సుమారు యాభై వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలని, నూతన బొగ్గు గనులను ప్రారంభించాలని, విజిలెన్స్ కేసుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.


అలాగే కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని అమలు చేయాలని, పెర్క్స్‌పై ఆదాయ పన్నును యాజమాన్యమే భరించాలని, గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన నిర్మాణ సమావేశాల్లో ఒప్పుకున్న డిమాండ్లను అమలు చేయాలని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు ఇవ్వాలని, క్లర్క్ పోస్టులకు కోర్టు కేసులతో సంబంధం లేకుండా వెంటనే పరీక్షలు నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు వందల యాభై మంది ఆధారితులకు ఉద్యోగాలు కల్పించాలని, డిస్మిస్ కార్మికులకు అవకాశం ఇవ్వాలని, సహజ మరణం పొందిన కార్మికుడికి ఇరవై ఐదు లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ సమస్యలపై ఏఐటీయూసీ గుర్తింపు కార్మిక సంఘంగా రాజీలేని పోరాటం చేస్తుందని, భవిష్యత్తులో ఇచ్చే పిలుపుకు కార్మికులంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏఐటీయూసీ పోరాటాలకు ఆకర్షితులై సీహెచ్‌పీ మహిళా కార్మిక సోదరీమణులు, ఇతర కార్మికులు యూనియన్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీ సైదా, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఫిట్ కార్యదర్శి రవి, సహాయ కార్యదర్శి సాయి రాజు, నాయకులు గజ్జి రమేష్, అశోక్ రెడ్డి, మావో, జోగుల ప్రభాకర్, కల్లేపల్లి శ్రీనివాస్, మంద ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# గొంతులో ఇరుక్కున్న చికెన్ బోన్



**మంచిర్యాలరూరల్ ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కడెం మండలం దస్తూరాబాద్ గ్రామానికి చెందిన లక్ష్మణ్ (40) భోజనం చేస్తుండగా అనుకోకుండా చికెన్ బోన్ గొంతులో ఇరుక్కోవడంతో తీవ్ర



అస్వస్థతకు గురయ్యారు. వెంటనే పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో కుటుంబ సభ్యులు అప్రమత్తమై మంచిర్యాల పట్టణంలోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్‌ను సంప్రదించారు.అక్కడి వైద్యులు డా.నవీన్ ఆడెపు చాకచక్యంగా పరిస్థితిని పరిశీలించి వెంటనే ఎండోస్కోపీ చేయాలని రోగీ కుటుంబసభ్యులకు తెలిపి,వెనువెంటనే ఎండోస్కోపీ చికిత్స ద్వారా గొంతులో ఇరుక్కున్న చికెన్ బోన్‌ను తొలగించారు.దీంతో రోగికి ఉపశమనం లభించగా,పెద్ద ప్రమాదం తప్పింది.ఈ సందర్భంగా వైద్యుడు మాట్లాడుతూ భోజనం సమయంలో నిర్లక్ష్యంగా తినడం వల్ల ఇటువంటి ఘటనలు చోటుచేసుకుంటాయని,ముఖ్యంగా ఎముకలున్న ఆహారాన్ని జాగ్రత్తగా నమిలి తినాలని సూచించారు.గొంతులో ఏదైనా ఇరుక్కున్న అనుమానం వచ్చిన వెంటనే స్వయంగా తొలగించేందుకు ప్రయత్నించకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి అని తెలిపారు. సమయానికి చికిత్స అందించి ప్రమాదం నుంచి రక్షించిన డా.నవీన్ ఆడెపుకు లక్ష్మణ్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.వైద్యుల చాకచక్యం,సత్వర నిర్ణయం వల్లే ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం లేకుండా రోగి కోలుకున్నాడు.

## జయంతి రోజుల్లో మద్యపాన నిషేధం కఠినంగా అమలు చేయాలని బౌద్ధ సంఘాల విజ్ఞప్తి

**ఆసిఫాబాద్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి :** మహనీయుల జయంతి రోజుల్లో మద్యం, మాంసాహారం, జంతుబలిని నిషేధిస్తూ కఠినంగా అమలు చేయాలని భారతీయ బౌద్ధ మహాసభ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్, సమతా సైనిక్ దళ్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శుక్రవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మహాత్మా జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భగవాన్ బుద్ధుడు వంటి మహనీయుల జయంతులను గౌరవప్రదంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జయంతి రోజున మద్యం,



మాంసాహారం నిషేధాన్ని అమలు చేయడం ద్వారా సమాజానికి మంచి సందేశం వెళ్తుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసి ఈ విధానాన్ని కఠినంగా అమలు చేయాలని కోరారు. ఈ విధానం ద్వారా కొత్త సంప్రదాయం ఏర్పడి, సామాజిక చైతన్యం పెరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, బీఎస్ఐ జిల్లా ఆర్గనైజర్ విజయ్ ఉప్రే, రోషన్, జైరాం, దుర్గం దుర్గాజీ, శ్యామ్ రావు, నాగ్ సేన్, ప్రశాంత్, రమేష్, కొయ్యల మహేష్, తిరుపతి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## తాహసీల్దార్‌కు సన్మానం

**సమస్యలు పరిష్కరించాలని వినతి**



**గుడిహత్నూర్, ఏప్రిల్ 10, ప్రజజ్యోతి :** ఇటీవలనే ఇచ్చోడ మండలం తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఇమ్రాన్ ఖాన్ ను శుక్రవారం ఇచ్చోడ మండలంలోని మాదాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ షేక్ ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ షాదుల్లా మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువతో సత్కరించారు. మాదాపూర్ గ్రామానికి సంబంధించిన సమస్యలను తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. వాటిని పరిష్కరించి చొరవ చూపాలని వారు విన్నవించారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తాహశీల్దార్ వారికి హామీ ఇచ్చారు. అందరి సహకారంతోనే గ్రామాలను అభివృద్ధి పర్చుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ తాహసీల్దార్ జాదవ్ రమేష్, మాదాపూర్ పంచాయతీ కార్యదర్శి ఈజాజ్ హమ్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

## బడి ఆవరణలో అరుదైన సంఘటన




**బజార్హత్నూర్ ఏప్రిల్ 10, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా సత్నాల మండల కేంద్రంలోని జామిని గ్రామంలో బొప్పాయి చెట్టుకు కింది వరకు వేలాడుతూ కాసిన బొప్పాయి కాయలు... సహజంగా బొప్పాయి చెట్టుకే పైన గుత్తులుగా కాయలు కాస్తాయ్ కానీ మామిడి చెట్టుకు మామిడి కాయలు వేళడుతు కాసినట్లుగా అదే మాదిరిగా బొప్పాయి చెట్టుకు కూడా వేళడుతు కాసిన కాయలు కనిపించడం విద్యార్థులు,ఉపాధ్యాయులు ఆసక్తిగా, ఆశ్చర్యంగా గమనించారు.ప్రాథమికోన్నత పాఠశాల, జామిని, సాత్నల మండలంలో అరుదైన దృశ్యం కనిపించింది.

## పడకేసిన పారిశుధ్యం... మురుగు కుంపలో ఇచ్చోడ



**బజార్హత్నూర్, ఏప్రిల్ 10, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లాలో ఇచ్చోడ మండల కేంద్రంలోని పారిశుద్ధ్య నిర్వహణ హస్తవ్యస్తంగా మారిపోయింది. పంచాయతీ అధికారులు, పాలకులు తమ సమస్యలను పట్టించుకోవడంలేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురుకు కాలువలు కూడిక తీయకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెనజల్లుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెత్తాచెదారాన్ని తొలగించాలని స్థానిక కాలానివాసులు కోరుతున్నారు.

## తర్నంలో వైద్య శిబిరం



**నేరడిగొండ, ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి :** మండలంలోని తర్నం గ్రామంలో గల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ఏ ఏ ఎం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఎన్.సి.డి స్క్రీనింగ్ మరియు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్.ఈ.ఓ పవార్ రవీందర్ మాట్లాడుతూ.. మారుతున్న జీవనశైలి కారణంగా వస్తున్న రక్తపోటు (బీపీ), మధుమేహం వంటి అసంక్రమిత వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ పూర్తి చేసి, అవసరమైన వారికి మెరుగైన వైద్యం అందేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి (ఎం ఎల్ హెచ్ పి) వాణి ఏ.ఎన్.ఎంలు గంగామణి, శ్యామల, ఆశా కార్యకర్త ఆనంద్య,అంగన్వాడీ టీచర్లు శశికళ, మరియు గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## “అరివ్ అలైవ్” వీడియో పోటీతో రోడ్డు భద్రతపై చైతన్యం - విజేతకు రూ.5,000 బహుమతి

### మూడు నిమిషాల వీడియోతో సందేశం - ఏప్రిల్ 14లోపు ఎంట్రీలు పంపాలి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన పెంపొందించే లక్ష్యంతో మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ శాఖ “అరివ్ అలైవ్” నినాదంతో ప్రత్యేక వీడియో పోటీని నిర్వహిస్తోంది. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ డి. జానకి ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలోని ప్రజలు, విద్యార్థులు, యువత ఈ పోటీలో పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించడంతో పాటు రోడ్డు భద్రతపై సమాజంలో చైతన్యం కల్పించాలని ఆమె కోరారు.



పోటీలో పాల్గొనదలచిన వారు రోడ్డు భద్రతపై స్పష్టమైన సందేశంతో గరిష్టంగా మూడు నిమిషాల నిడివి గల వీడియోను రూపొందించాలి. వీడియోలను ఏప్రిల్ 14 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా పోలీస్ కార్యాలయానికి పెన్ డ్రైవ్ ద్వారా లేదా itcellmbnr@gmail.com కు మెయిల్ ద్వారా పంపించవచ్చు. పోటీలో ఉత్తమంగా ఎంపికైన వీడియోకు రూ.5,000 నగదు బహుమతి అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. అదనపు వివరాల కోసం ఐటీ సెల్ ఎస్సై రవి (సెల్: 8712659358) ను సంప్రదించవచ్చని సూచించారు.

## యోగ మన జీవితంలో ఒక భాగం కావాలి:అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి) :ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకే కాక శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండేందుకు యోగ దోహదపడుతున్నందున ప్రతి మనిషి జీవితంలో నిత్యం యోగ చేయడాన్ని ఒక భాగంగా చేసుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల్లో శుక్రవారం ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో హోమియోపతి,ఆయుష్ దినోత్సవ



సంబరాల్లో ఉదయం గద్వాల ఐడిఓసి గార్డెన్ లో యోగ శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశం ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప కానుక యోగ అని,అనేక దేశాల ప్రజలు యోగను సాధన చేస్తుండడం మనకెంతో గర్వకారణం అన్నారు.యోగ ప్రాధాన్యతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం కొన్నేళ్లుగా ఏటా అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కలిగిస్తోందన్నారు.ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.యోగ శిక్షకులు తరచూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరూ యోగను సాధన చేసేందుకు తమ వంతుగా కృషి చేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.అనంతరం ఆరేళ్ల చిన్నారి రక్షిక చేసిన సూర్య నమస్కారాలు,యోగసనాలు అకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజు,డిపిఓ శ్రీకాంత్,సర్వే ఏడి నూకరాజు,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత,వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప,జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్,యోగ శిక్షకులు,వైద్యాధికారులు,పలువురు వైద్యులు,ఆశ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సెలవుల్లో పిల్లలను ఈతకు పంపొద్దు

### -నాగర్ కర్నూల్ ఎస్.ఐ గోవర్ధన్

నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలను తల్లిదండ్రులు ఒంటరిగా ఈతకు పంపరాదని ఎస్.ఐకే గోవర్ధన్ ఓ ప్రకటనలో తెలిపారు.పిల్లలు తల్లిదండ్రులకు తెలియకుండా చెరువులు,కాలువల వద్దకు వెళుతుంటారని అటువంటి సమయాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు.పిల్లల విషయంలో తల్లి దండ్రులు తగిన జాగ్రత్తలు పాటించాలని అవసరమైతే పెద్దల పర్యవేక్షణలోనే ఈతకు పంపాలని అన్నారు.



## అనారోగ్య కారణాలతో ఉరి వేసుకొని వ్యక్తి మృతి - కేసు నమోదు: టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి) నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... పళ్ల హరిజన వాడకు చెందిన K. అనిల్ (తండ్రి: తిప్పన్న) తన ఫిర్యాదులో తెలిపిన ప్రకారం, గత రాత్రి పని నిమిత్తం బయటకు వెళ్లి రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఇంటికి చేరుకున్నాడు. ఆ సమయంలో ఆయన తండ్రి తిప్పన్న ఇంటి వద్ద ఉరివేసుకొని కనిపించడంతో వెంటనే



స్నేహితులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. తరువాత వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా, చికిత్స పొందుతున్నప్పటికీ కోలుకోకపోవడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## ప్రభుత్వ హాస్టల్లలో మెనూ కచ్చితంగా అమలు చేయాలి

### - విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సదుపాయాలు కల్పించాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు నిర్ణయించిన మెనూను ఖచ్చితంగా అమలు చేయడంతో పాటు ఎలాంటి అసౌకర్యం





కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలో ఉన్న ప్రభుత్వ బీసీ విద్యార్థుల సంక్షేమ హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల గదులు, వంటశాల (కిచెన్), స్టాక్ రూమ్‌ను పరిశీలించి హాస్టల్‌లో అందిస్తున్న సదుపాయాలను తనిఖీ చేశారు. ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో సమస్యలపై విచారించిన కలెక్టర్, ఇబ్బందులు ఉంటే వెంటనే తహసీల్దార్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వ నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని, మెనూను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. హాస్టల్‌కు నాణ్యమైన బియ్యం సరఫరా జరుగుతోందా అని అడగగా, అధికారులు సరఫరా సక్రమంగా జరుగుతోందని వివరించారు. కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి హాస్టల్ సదుపాయాలపై వారి అభిప్రాయాలను తెలుసుకోగా, విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో సమస్యలు పరిష్కరిస్తాం రాజపేట గ్రామ శివారులోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కాలనిని కూడా కలెక్టర్ సందర్శించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కనెక్టివిటీ రోడ్, డ్రైనేజీ సమస్యలపై స్థానికులు వివరించగా, వీటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లాలో ఆరెంజ్ అలర్ట్- ఉష్ణోగ్రతలు 44డిగ్రీల వరకు పెరిగే అవకాశం

### జాగ్రత్తలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి): భారత వాతావరణ శాఖ (ఐ ఎం డి),హైదరాబాద్ సూచనల మేరకు రాబోయే మూడు రోజులలో రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 2–3 డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లాలో నేటి నుండి 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ఆరెంజ్ అలర్ట్ ప్రకటించినట్లు చెప్పారు.ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.దాహం లేకపోయినా తరచుగా నీరు తాగాలని,ఓఆర్ఎస్ ద్రావణం,నిమ్మ రసం,మజ్జిగ,పండ్ల రసాలు వంటి ద్రవాలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు.ఇంటి వద్ద ఓఆర్ఎస్ తయారీకి ఒక లీటర్ తాగునీటిలో ఆరు టీ స్పూన్లు చక్కెర,అర టీ స్పూన్ ఉప్పు కలిపి సేవించవచ్చని పేర్కొన్నారు.ప్రయాణాల సమయంలో తప్పనిసరిగా తాగునీరు వెంట తీసుకెళ్లాలని సూచించారు.పుచ్చకాయ,ఖర్బూజ,కమలాలు,ద్రాక్ష, అనాసపండు,దోసకాయ వంటి నీటి శాతం అధికంగా ఉన్న పండ్లు,కూరగాయలు తీసుకోవాలని చెప్పారు.ఎండలో బయటకు వెళ్లేటప్పుడు తేలికపాటి లైట్ కలర్ కాటన్ దుస్తులు ధరించాలని,తలకు టోపీ లేదా గొడుగు వాడాలని,చెప్పులు ధరించడం తప్పనిసరి అని సూచించారు. వీలైనంత వరకు ఇంట్లోనే చల్లని ప్రదేశాల్లో ఉండాలని,ఉదయం,సాయంత్రం సమయాల్లోనే పనులు చేసుకోవాలని తెలిపారు.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల మధ్య బయటకు



వెళ్లకుండా ఉండాలని,ముఖ్యంగా చిన్నపిల్లలు,వృద్ధులు,గర్భిణీలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.మద్యం,టీ,కాఫీ, సోడా వంటి పానీయాలు,అధిక చక్కెర కలిగిన పానీయాలు తీసుకోవద్దని చెప్పారు. అధిక ప్రోటీన్,ఉప్పు,మసాలా,ఆయిల్ ఉన్న ఆహారాలను తగ్గించి,సాధారణ ఆహారం తీసుకోవాలని సూచించారు.హీట్ వేవ్ కారణంగా వికారం,వాంతులు,తీవ్రమైన తలనొప్పి,తల తిరగడం,మూర్ఛ,శరీర ఉష్ణోగ్రత 40డిగ్రీల వరకు పెరగడం,గుండె వేగంగా కొట్టుకోవడం వంటి లక్షణాలు కనిపించవచ్చని తెలిపారు.ఇలాంటి లక్షణాలు గమనించిన వెంటనే సమీప ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాలని సూచించారు.ప్రజల రక్షణ కోసం అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక పడకలు,ఐవీ ద్రావణాలు,అవసరమైన మందులు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఏఎన్ఎంలు, ఆశా,అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.పని ప్రదేశాల్లో యజమానులు కార్మికులకు చల్లని తాగునీరు,అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, అదనపు కార్మికులను నియమించి పని భారం తగ్గించాలని సూచించారు.గర్భిణీ, అనారోగ్యంతో ఉన్న కార్మికులు వేడిలో పని చేసే విషయంలో వైద్యులను సంప్రదించాలని అన్నారు.వడదెబ్బకు గురైన వారిని వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి, శరీరాన్ని చల్లబరచాలని,అవసరమైతే 108కు ఫోన్ చేసి వైద్య సహాయం పొందాలని సూచించారు.ప్రజల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లావాసులు ఈ సూచనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## జోగులాంబ గద్వాల జిల్లాలో “అరైవ్ అలైవ్”కార్యక్రమం

### ఏప్రిల్ 13 నుంచి 18 వరకు రోడ్డు భద్రతపై అవగాహన

గద్వాల ఏప్రిల్ 10(:ప్రజా జ్యోతి ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా,జోగులాంబ గద్వాల జిల్లాలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించేందుకు ఏప్రిల్ 13 నుంచి 18 వరకు“అరైవ్ అలైవ్” కార్యక్రమాన్ని అన్ని గ్రామ సభల్లో నిర్వహించాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు,పోలీస్ అధికారులను ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో “ఒక్క నిర్లక్ష్యం–ఒక కుటుంబం నాశనం”అనే సందేశంతో ప్రతి పౌరుడిలో బాధ్యతాభావం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు.ఆరు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయిలో రోడ్ సేఫ్టీ కమిటీల ఏర్పాటు,ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించడం,అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్రాఫిక్ నియమాలను పాటించేందుకు ప్రమాణం చేయించడం,ప్రమాదాలకు గురయ్యే ప్రదేశాలను గుర్తించి తగిన చర్యలు చేపట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పిల్లల కోసం ప్రత్యేకంగా రోడ్ సేఫ్టీ దినోత్సవాన్ని నిర్వహిస్తూ,హెల్మెట్,సీట్‌బెల్ట్ వినియోగంపై చిన్నప్పటి నుంచే అలవాటు చేసే ప్రయత్నం చేయనున్నారు.యువతలో పెరుగుతున్న వేగం,నిర్లక్ష్య డ్రైవింగ్‌ను దృష్టిలో ఉంచుకుని సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టి,మద్యం సేవించి వాహనం నడపడం, ఓవర్ స్పీడింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు




చేపట్టనున్నారు.అలాగే రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడే “గోల్డెన్ అవర్” ప్రాముఖ్యతపై పోలీస్, అంబులెన్స్ సిబ్బంది,వాలంటీర్లకు శిక్షణ ఇచ్చి అత్యవసర పరిస్థితుల్లో సమయానికి స్పందించేలా చర్యలు తీసుకుంటున్నారు.చివరి రోజున జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే నిర్వహించి,ఉల్లంఘనదారులకు కౌన్సెలింగ్ ద్వారా అవగాహన కల్పించనున్నారు. పాఠశాలల పరిసరాల్లో జీబ్రా క్రాసింగ్‌లు,స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేసి చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రతి గ్రామంలోని యువత ముందుకు వచ్చి,తమ కుటుంబం,గ్రామ ప్రజల భద్రత కోసం బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.“హెల్మెట్ ఒక అలవాటు కాదు –ప్రాణ రక్షణ కవచం,సీట్‌బెల్ట్ ఒక నియమం కాదు–కుటుంబానికి ఇచ్చే హామీ”అని ఆయన పేర్కొన్నారు.“స్పీడ్ తగ్గించు–జీవితం కాపాడు”, “జాగ్రత్తగా నడపు –సురక్షితంగా చేరుకో”అనే సందేశాలతో ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## రైతాంగాన్ని బిఆర్ఎస్ తప్పుదోవ పట్టిస్తోంది

- ప్రజలకు మేలు చేసేది కాంగ్రెస్ పార్టీనే
- మాజీ మంత్రి వనపర్తి ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- రిజర్వాయర్ పేరుతో బిఆర్ఎస్ రాజకీయాలు
- మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి): రైతాంగాన్ని, ప్రజలను బిఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారాలతో తప్పుదోవ పట్టిస్తోందని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. గతంలో బిఆర్ఎస్ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి తెలంగాణ సంపదను దోచుకుని ఫామ్ హౌస్‌లు కట్టుకున్నారని తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య పాల్గొన్నారు.




ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏదుల రిజర్వాయర్ నుంచి వనపర్తి నియోజకవర్గ రైతులకు ఒక్క నీటి చుక్క కూడా రాదని తెలిసి కూడా బిఆర్ఎస్ నాయకులు ప్రతిపాదనలు చేసి రాజకీయ లాభాల కోసం ప్రయత్నించారని ఆరోపించారు. నిన్న గొల్లపల్లి–చీర్కపల్లి రిజర్వాయర్ వద్ద బిఆర్ఎస్ నాయకులు ప్రేరేపించిన దీక్షలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న రిజర్వాయర్ నిర్మాణ పనులను చూసి అసూయతో బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. గతంలో స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి చేసిన పనులను అప్పటి మంత్రులు ప్రశంసించిన విషయాన్ని గుర్తుచేశారు. గొల్లపల్లి–చీర్కపల్లి పరిధిలో 200 ఎకరాల భూమి కబ్జా జరిగిన విషయం బయటపడటంతో, రిజర్వాయర్ పేరుతో బిఆర్ఎస్ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వాల్య నాయక్, మండల అధ్యక్షుడు రవి కిరణ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎత్తం రవి తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

### క్వింటాల్‌కు రూ.2400 మద్దతు ధర

గద్వాల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి): జోగులాంబ గద్వాల జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ ఒక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం,యాసంగి సీజన్ 2025–26కు సంబంధించి గద్వాల మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గద్వాల,మల్దకల్,ధరూర్,గట్టు,కేటీ దొడ్డి మండలాల రైతుల సౌకర్యార్థం ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.రైతులు పండించిన మొక్కజొన్నను ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం క్వింటాల్‌కు రూ.2400 చెల్లించి కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు.అయితే,ఒక్క ఎకరాకు గరిష్టంగా 25 క్వింటాళ్ల వరకు మాత్రమే





కొనుగోలు చేయబడుతుందని స్పష్టం చేశారు.రైతులు ధాన్యం తీసుకు రావడానికి ముందుగా టోకెన్ తీసుకోవాలని సూచించారు.రైతులు తీసుకురావాల్సిన పత్రాలు:ఏ.ఈ.ఓ ధృవీకరణ పత్రం,పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,బ్యాంక్ ఖాతా జిరాక్స్ (రైతు బంధుకు లింక్ చేయబడినది)ఈ పత్రాలు తప్పనిసరిగా సమర్పించాలని అధికారులు సూచించారు.ఈ కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి మార్కెట్ యార్డ్ చైర్మన్,మున్సిపల్ చైర్మన్,వార్డు కౌన్సిలర్లు,మాజీ జెడ్పీటీసీ చైర్మన్,మాజీ సింగిల్ విండో చైర్మన్,జిల్లా మార్కెటింగ్ అధికారి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు,ఏడీఏ,జిల్లా మార్క్‌ఫెడ్ అధికారి,పీఏసీఎస్ సెక్రటరీలు,ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్‌కు సూపర్ స్పెషాలిటీ మెడికల్ హబ్ దిశగా భారీ అడుగు

### - ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని రిఫరల్ సెంటర్‌గా అభివృద్ధి - మంత్రి దామోదర రాజనర్సింహ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి బ్యూరో) దక్షిణ తెలంగాణకు కేంద్ర బిందువుగా మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ రిఫరల్ ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో పనిచేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 6 నుంచి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాల సందర్భంగా మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద మెగా రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయుష్, హోమియోపతి, యునాని వైద్య శాఖల స్టాల్స్‌ను సందర్శించిన మంత్రి, మెడికల్ కాలేజ్ మరియు నర్సింగ్ కాలేజ్ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాల మెరుగుదలపై విద్యార్థుల అభిప్రాయాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌ను సూపర్ స్పెషాలిటీ వైద్య సేవల కేంద్రంగా అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మెడికల్ కాలేజీలో సీట్ల పెంపు, పీజీ కోర్సుల విస్తరణ, విద్యార్థులకు వేర్వేరు హాస్టల్ సదుపాయాలు, ఆడిటోరియం నిర్మాణం వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కొత్త టీచింగ్ హాస్పిటల్ భవనాన్ని జూన్ నెలలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని, హాస్టల్ భవనాలు, ఆడిటోరియం నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేస్తామని చెప్పారు. నారాయణపేట్, వనపర్తి, గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాలకు మహబూబ్‌నగర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి రిఫరల్ సెంటర్‌గా సేవలు అందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఎంఆర్ఐ, రోబోటిక్ సర్జరీ పరికరాలు, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, ఆర్గన్ ట్రాన్స్‌ప్లాంట్ రిట్రీవల్ సెంటర్, వాస్క్యులర్ యాక్సెస్ సెంటర్ వంటి ప్రత్యేక వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మెడికల్ కాలేజీలో ప్రస్తుతం ఉన్న 21 విభాగాలకు అదనంగా మరో 14 విభాగాలను ఏర్పాటు చేసి, హైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రులకు ధీటుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. టీచింగ్ ఫ్యాకల్టీ కొరతను తీర్చేందుకు భారీగా నియామకాలు చేపడుతున్నామని, ఇప్పటికే 172 మంది అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లకు నియామక ఉత్తర్వులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2232 మంది నర్సులను నియమించనున్నట్లు తెలిపారు. ప్రతి 30–35 కిలోమీటర్ల పరిధిలో ట్రామా కేర్ సెంటర్లు, ప్రతి 25 కిలోమీటర్ల పరిధిలో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వివరించారు. సాధారణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు. అనంతరం ఆసుపత్రిలో పోస్ట్ ఆపరేటివ్ వార్డును సందర్శించి రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రశంసనీయమని అన్నారు. మెడికల్ కాలేజ్ స్థాపనలో మంత్రి దామోదర రాజనర్సింహ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఆనందకరమని తెలిపారు. అనంతరం పాత పాలమూరు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం



హెల్త్ స్క్రీనింగ్ పైలెట్ ప్రాజెక్ట్‌ను మంత్రి ప్రారంభించారు. మహబూబ్‌నగర్ రూరల్, భూత్పూర్, చిన్న చింతకుంట, దేవరకద్ర, హన్వాడ మండలాల్లో మహిళలకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, జిల్లా కలెక్టర్ ఖుష్బు గుప్తా, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మేయర్ గుమ్మాల మమత, అదనపు కలెక్టర్లు, వైద్య అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులను బతికించుకుందాం

### మందనపల్లి లో బడిబాట

ఆలేరు ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి
విద్యార్థుల పెంపే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని ప్రభుత్వ బడులను కాపాడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి సయ్యద్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్కారు బడుగులో



విద్యార్థులకు వచ్చే ఏడాది నుంచి విద్యార్థులకు అందించనున్న ప్రత్యేక కిట్ల గురించి వివరించారు. విద్యాబోధన సాంకేతిక అంశాలు క్రీడలు పలు అంశాలలో రాణించేలా చొరవ తీసుకుంటామని ఆమె ఇచ్చారు. అలాగే విశాలమైన తరగతి గదులు అనువాగులైన ఉపాధ్యాయులు కంప్యూటర్ యోగా కరాటే బాలికల గుడుటచు బ్యాడ్ టచ్ మధ్యాహ్న భోజన వసతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణుక నరసయ్య, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మఠంలో వైభవంగా జరిగిన విగ్రహ ప్రతిష్ట

ఆలేరు ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాకలో ఆర్యవైశ్య కోమట్ల మఠంలో జరుగుతున్న ప్రతిష్టాపన ఉత్సవాల్లో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ నాగేశ్వర స్వామి సహిత కన్యకా పరమేశ్వరి విగ్నేశ్వర స్వామి విగ్రహాలను వేద పండితుల మంత్రోచ్ఛరణం మధ్య శాస్త్రముగా సంప్రదాయ రీతిలో ప్రతిష్ఠించారు. యజ్ఞం జరిపి పూర్ణాహుతి నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణం



జరిపించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు విగ్రహ ప్రతిష్టాపక ఉత్సవాలకు హాజరయ్యారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి రవీందర్ గుప్తా, దిడిగం వీరయ్య గుప్తా, ఉమామహేశ్వర్, సంగు కృష్ణమూర్తి గుప్తా, మిరియాల ఉమేష్ గుప్తా, శ్రావణ్ కుమార్ గుప్తా, అంజయ్య గుప్తా మహిళ లు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు వెనుక శ్రీ ముత్యాలమ్మ దేవాలయం పునర్ నిర్మాణానికి భూమి పూజ

మర్రిగూడ, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి):
మండలంలోని శివన్నగూడ గ్రామంలో చెరువువెనుక ఉన్న శ్రీ



ముత్యాలమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ఈ భూమి పూజలో భక్తులు అమ్మవారిని ప్రార్థించి దేవాలయ పునర్నిర్మాణం విజయవంతంగా పూర్తవాలని ఆకాంక్షించారు. కర్యక్రమం సందర్భంగా ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పునర్నిర్మాణ పనులకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఉపసర్పంచ్ జంగిలి శాంతమ్మ మల్లయ్య యాదవ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అలాగే ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముడిగా నరసింహ, మైల సత్తయ్య, వడ్డెరి ఎల్లయ్య, ఐతగోని వెంకటయ్య, డీలర్ ఊరిపక్క మహేందర్, శిరీప్రగాఢ ఆనందరావు, నున్నగోపుల పెద్దులు, కాలం శేఖర్, బోయపల్లి శ్రీను, బర్ల శంకరయ్య, సంకబుడ్డి నరసింహ, చాపల లింగస్వామి, గునగోని నరిసింహ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన ఆఫీసర్ పై దాడిని ఖండిస్తున్నాం

### తెలంగాణ గ్రామ పాలసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి బాలకృష్ణ

ఆలేరు ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి:
మెదక్ జిల్లా కౌడపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామ పాలన ఆఫీసర్ భూపాల్ క్షేత్రస్థాయి విచారణ కొరకు విధి నిర్వహణలో భాగంగా భూమి మీదకు వెళ్ళగానే కండల్లో కారంపూడి చాల్లి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ కోరారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే గ్రామ పాలన ఆఫీసర్ పై దాడి చేసున్న వ్యక్తిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరుత్వం కాకుండా చూసుకోవాలన్నారు.



## రాత్రి వేళల్లో బైక్ దొంగల దండయాత్ర

### సీసీ కెమెరాలకు సవాల్ విసిరిన దుండగులు

### పోలీసుల గాలింపు ముమ్మరం

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 10,(ప్రజా జ్యోతి):
పట్టణంలో వరుసగా జరుగుతున్న ద్విచక్ర వాహన దొంగతనాలను మల్లేపల్లి ఎస్ఐ అజ్మీర రమేష్ సీరియస్‌గా తీసుకున్నారు. గురువారం అర్ధరాత్రి చోటుచేసుకున్న రెండు బైక్ చోరీ ఘటనలు ప్రజల్లో ఆందోళన కలిగించాయి.పట్టణ కేంద్రంలోని క్రాంతి మొబైల్ షాప్ ఎదుట పార్కింగ్ చేసిన షేక్ మగ్బూల్‌కు చెందిన టిఎస్ 05 ఎఫ్ఎన్ 1709 నంబరు గల ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు దొంగిలించారు. సుమారు గంటసేపు అక్కడే తిరుగుతూ అనుమానం రాకుండా నటించి చివరకు బండిని ఎత్తుకెళ్లినట్లు సీసీ కెమెరాల్లో రికార్డైంది. ఈ ఘటనను ఎస్ఐ అజ్మీర రమేష్ తీవ్రంగా పరిగణించి ప్రత్యేక దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. పట్టణంలో పెరుగుతున్న చోరీలపై కఠిన చర్యలు తీసుకుంటామని, నిందితులను త్వరలో పట్టుకుని చట్టపరంగా శిక్షిస్తామని హెచ్చరించారు.రాత్రిపూట పెట్రోలింగ్‌ను మరింత కట్టుదిట్టం చేస్తామని, అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని వెల్లడించారు. దొంగలు స్థానికులా లేదా బయటివారా అన్న కోణంలో విచారణ కొనసాగుతోందని తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా




ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై అజ్మీరా రమేష్ సూచించారు.

## విద్యుత్ ఆర్టిజన్ల సమ్మెకు సిఐటియు అండ

మల్లేపల్లి, ఏప్రిల్ 10, (ప్రజాజ్యోతి):
దేవరకొండ సబ్‌డివిజన్ పరిధిలోని కొండమల్లేపల్లి విద్యుత్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఆర్టిజన్ల న్యాయమైన సమస్యల పరిష్కారం




కోసం చేపట్టిన ఈ సమ్మెకు సంఘీభావంగా సిఐటియు ప్రతినిధి బృందం శుక్రవారం సమ్మె శిబిరాన్ని సందర్శించింది.
ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.డి. సలీం మాట్లాడుతూ, ఆర్టిజన్లను ప్రత్యేక కేటగిరీగా గుర్తించి ఎపిఎస్ఇబి నిబంధనలు అమలు చేయాలని, ఇతర ఉద్యోగుల మాదిరిగా అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగంలో కీలక సమయంలో జరుగుతున్న ఈ సమ్మెలో యాజమాన్యం కార్మికుల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు.ఒక కేటగిరీ కార్మికులను మరో కేటగిరీకి వ్యతిరేకంగా నిలబెట్టే ప్రయత్నాలను ఉద్యోగులందరూ ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఆర్టిజన్ల స్థానంలో శాశ్వత ఉద్యోగులతో అదనపు డ్యూటీలు వేయించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. శాశ్వత ఉద్యోగులు తమ విధులకే పరిమితం కావాలని, అదనపు పనులు చేపట్టకుండా ఉంటే ఆర్టిజన్ల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని తెలిపారు.రాష్ట్రంలోని కార్మిక వర్గం మొత్తం యూనియన్లకు అతీతంగా ఈ సమ్మెకు మద్దతుగా నిలవాలని, సామాన్య ప్రజలు కూడా ఆర్టిజన్ల న్యాయమైన పోరాటాన్ని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.సమ్మె శిబిరంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్లా వెంకటయ్య, జిల్లా నాయకులు ఓ. యాదగిరి, ఎం. పర్వత రెడ్డి, ఆర్టిజన్ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కల్లూరి యాదగిరిస్మారక స్థూపావిష్కరణ, సభను జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి


నార్కట్ పల్లి, ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి):
ఈనెల 12న సిపిఐ(ఎం) నార్కెట్ పల్లి మండల కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ కామ్రేడ్ కల్లూరి యాదగిరి స్తూపావిష్కరణ సభను ప్రజలు పెద్ద ఎత్తున కదిలి జయప్రదం చేయాలని నార్కట్ పల్లి మండల కేంద్రంలో కరపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మరియు నార్కట్ పల్లి మాజీ వైస్ ఎంపీపీ కల్లూరు యాదగిరి 2025 జనవరి 19న ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. కామ్రేడ్ కల్లూరి యాదగిరి గీత కార్మిక కుటుంబంలో పుట్టి విద్యార్థి దశ నుండి హైస్కూల్ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు.పేదలు పడుతున్న కష్టాలు చూసి సిపిఐ(ఎం) పార్టీకి ఆకర్షితుడై వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగించారు. 1995 నుండి 2000 వరకు ఎంపీటీసీగా ప్రజల మన్నలను పొంది దేవాదాయ భూమి,సీలింగ్ భూమి, పోరంబోకు భూములను పేద ప్రజలకు పంచాలని పాదయాత్రలు చేసి అనేక పోరాటాలు కొనసాగించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయమంటూ ప్రజలకు నిరంతరం అండదండగా ఉంటు 2006 నుండి 2011 వరకు సర్పంచిగా కొనసాగరు. ఎల్లారెడ్డిగూడెం శేరుబావిగూడెం, దాసరిగూడెం గ్రామాల పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేశారు. ఎల్లారెడ్డిగూడెంలో ఆయన ప్రజాప్రతినిధిగా పేద ప్రజలకు భూములు పంచారు. ఆయన నిరంతరం గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేశారు. బ్రాహ్మణ వెల్లాముల ఎత్తిపోతల పథకంలో, యూనివర్సిటీ నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు తగిన నష్టపరిహారం ఇప్పించడానికి ముందుండి అనేక ఉద్యమాలు చేశారు. ప్రజా ఉద్యమాలు చేసే క్రమంలో పాలకవర్గాలు కేసులు పెట్టి జైల్లో పెట్టిన మొక్కవోని దీక్షతో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం పని చేశారు. ఆయన ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే క్రమంలోనే 2019 నుండి 2024 రెండవసారి ఎంపీటీసీగా గెలిచి నార్కట్ పల్లి వైస్ ఎంపీపీగా ఎన్నికయ్యారు. పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేశారని, ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన నమ్మిన సిద్ధాంతం కోసం



కడవరకు పని చేశారని గుర్తు చేస్తున్నాం. ఆయన మరణం సిపిఐ(ఎం) పార్టీకే కాకుండా ఎల్లారెడ్డిగూడెం ప్రజానీకానికి తీరని లోటు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే ఆయనకు మనం అర్పించే నిజమైన జోహార్లు. ఆయన ఆశయ సాధన కోసం ప్రజలంతా ఐక్యంగా పని చేయాలని పిలుపునిస్తున్నాం. ఈనెల 12న కల్లూరి యాదగిరి గారి స్థూప ఆవిష్కరణ సభకు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్న. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, సీనియర్ నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు చెరుకు పెద్దులు, కుమ్మరి శంకర్, కొప్పు శ్రవణ్,దండు రవి,ఆమనగంటి ఐలయ్య బొ ల్లెద్దు సైదులు, సోమనబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చందేపల్లిలో అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణకు మందకృష్ణ మాదిగ రాక

ఆలేరు, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చందేపల్లిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ ల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ రానున్నారని ఆ సమితి మండల అధ్యక్షుడు ఆడేపు శ్రీనివాస్ మాదిగ తెలిపారు. మండలంలోని చందేపల్లిలో ఆ సమితి నాయకులతో కలిసి విగ్రహాల ఆవిష్కరణకు సంబంధించిన కరపత్రం ను శుక్రవారం విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి మాదిగ, ఉపకుల మేధావులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక వర్గాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. విగ్రహావిష్కరణ కార్యక్రమం సామాజిక న్యాయం, సమానత్వం, స్వాభిమానానికి ప్రతీకగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా



కార్యదర్శి గోసంగి పరమేష్ మాదిగ, మాజీ సర్పంచ్ బొట్ల నరసింహ మాదిగ, గ్రామ శాఖ అధ్యక్షుడు క్యాడిగళ్ళ నరసింహ మాదిగ, చాడ గ్రామ శాఖ అధ్యక్షుడు గంధమల్ల శ్రీనివాస్ మాదిగ, టౌన్ నాయకులు బొట్ల నవీన్ మాదిగ, బొట్ల నరేష్, బొట్ల గణేష్, పానుగంటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల రేషన్ బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

మర్రిగూడ , ఏప్రిల్ 10( ప్రజాజ్యోతి ): ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ప్రజలందరూ సద్వినియోగించుకోవాలని బీజేపీ ఓబీసీ నాయకులు నారోజు కుమారస్వామి ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి లో ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒకేసారి మూడు నెలల బియ్యాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యువజన పథకం లో భాగంగా ఉచిత రేషన్ బియ్యాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయానికి స్వాగతించినట్లు తెలిపారు. అదేవిదంగా వృధాప్యంలో ఎవరుకూడా ఇబ్బంది పడొద్దని ఇతరులపై ఆధారపడకుండా అటల్ పెన్షన్ యోజన పథకం,₹12 రూపాయలకే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకం ,పీఎం కౌశల్ యోజన ,స్వచ్ఛ్ భారత్ ,జననీ సురక్ష యోజన ,మధ్యాన భొజనం ,సుకన్య సమృద్ధి యోజన ఇట్లాంటి పథకాలు మరెన్నో గ్రామీణ ప్రాంతాల ప్రజల అభ్యున్నతి కోసం 60 పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేంద్రప్రభుత్వానికి మోడీకే దక్కుతుందని ,ఈ పథకాలను ప్రజలందరూ కూడా సద్వినియోగపరుచుకోవాలని ఆయన కొరారు.



## ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలను అరికట్టాలి

### తరుగు పేరుతో రైతులకు తీవ్ర అన్యాయం

### ఆర్డీవోకు వినతి పత్రం అందజేత

కోదాడ టౌన్ ,ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):
కోదాడధాన్యం కొనుగోళ్లలో రైస్ మిల్లర్లు, ప్రైవేటు వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు అనుసరిస్తున్న విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వీటిని వెంటనే అరికట్టాలని కోదాడ నియోజకవర్గ వివిధ రాజకీయ పార్టీల, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ ను కలిసి వినతిపత్రం అందజేశారు. మిల్లర్లు 70 కిలోల బస్తాకు కిలో తరుగు పేరుతో, టన్నుకు 5 కిలోల చొప్పున నికర బరువులో తగ్గిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రైవేటు వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు బస్తాకు రెండున్నర కిలోల వరకు కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్ఎంటీ, చింట్లు వంటి సన్న రకాలను మద్దతు ధర కంటే రూ. 200 నుండి



300 తక్కువకు కొనుగోలు చేస్తున్నారని, దీనిపై మిల్లర్లు, వ్యాపారులతో తక్షణమే సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలను నివారించి రైతులకు న్యాయం చేయాలన్నారు. స్పందించిన ఆర్డీఓ సోమవారం రోజున రైతులు, కమిషన్ ఏజెంట్లు, ధాన్యం వ్యాపారుస్తులతో సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు బొల్లు ప్రసాద్, కనగాల నారాయణ, దొడ్డ వెంకటయ్య, మెదరమెట్ల వెంకటేశ్వరరావు, ముత్యాలు, నరసింహారావు, రైతులు కమతం రాజేశ్వరరావు, వీరేపల్లి కృష్ణమూర్తి, బొమ్మ కంటి వీరబాబు, బైరాబోయిన వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులు బాధ్యతగా పనిచేయాలి

### వార్డు సభ్యుల బాధ్యతలతోనే గ్రామ వికాసం

### ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ శిబిరం

### ఎంపీడీఓ ఇస్సాక్ హుస్సేన్

కోదాడ టౌన్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):
గ్రామాల్లో అభివృద్ధి పరుగులు తీయాలంటే వార్డు సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కోదాడ ఎంపీడీఓ ఇస్సాక్ హుస్సేన్ అన్నారు.



మండల పరిధిలోని ద్వారకుంట, నల్లబండగూడెం, అడ్లూరు, గుడిబండ, కాపుగల్లు, గణపవరం, తొగర్రాయి గ్రామాల వార్డు మెంబర్లకు అల్వాలపురం రైతు వేదికలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నూతన పంచాయతీరాజ్ చట్టంపై ప్రతి ప్రతినిధికి తప్పనిసరిగా అవగాహన ఉండాలని సూచించారు. గ్రామ సభల నిర్వహణ, నిధుల వినియోగం, పారిశుధ్యం మరియు మౌలిక వసతుల కల్పనలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణలో పంచాయతీ అధికారులు వార్డు సభ్యులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ పి ఓ పార్థసారథి, ఎంపీ ఓ రాంబాబు, కోలా వెంకటనారాయణ, పొనుగోటి అక్షయ తేజ, రణబోతు మల్లారెడ్డి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

ఆలేరు ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజిపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం డాక్టర్ హైమావతి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కంతి మధు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ షుగర్, బీపి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పెండ్యాల నాగరాజు, పలె దావకాన డాక్టర్ మానస, ఆశ వర్కర్లు గ్రామస్తులు యువకులు పైతాలు పాల్గొన్నారు



# నేడు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి

- అణగారిన వర్గాలకు అండగా..
సమానత్వానికి శంఖం ఊదిన మహనీయుడు
- విద్యతో విప్లవం..
కులవ్యవస్థకు సవాల్ విసిరిన మహాత్ముడు
- సమాజ మార్పుకు మార్గదర్శి..
బడుగు బలహీన వర్గాల బాటలో వెలుగునిచ్చిన మహనీయుడు
- కుల వివక్షపై కఠిన పోరాటం..
సమానత్వానికి జీవం పోసిన మహాత్ముడు
- స్త్రీ విద్యకు పునాది.. సమాన హక్కుల కోసం జీవితాంతం
పోరాటం ఆయన జయంతి సందర్భంగా ఇవే మా ఘన నివాళులు..



**మెండోరా:ఏప్రిల్ /10 (ప్రజా జ్యోతి):** భారతదేశంలో సామాజిక సమానత్వానికి పునాది వేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి నేడు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం, మహిళల విద్యాభివృద్ధి కోసం, కులవ్యవస్థ నిర్మూలన కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. 1827 ఏప్రిల్ 11న జన్మించిన పూలే, సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించేందుకు ధైర్యంగా ముందుకొచ్చారు. ఆ కాలంలో స్త్రీలకు విద్య అందుబాటులో లేకపోయినా, తన జీవిత భాగస్వామి సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో పూణేలో బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించి చరిత్ర సృష్టించారు. ఈ చర్య భారతదేశంలో స్త్రీ విద్యకు శ్రీకారం చుట్టిన విప్లవాత్మక అడుగుగా నిలిచింది.సమాజంలో అణచివేతకు గురైన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్ను స్థాపించి, సమానత్వం కోసం ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. కులవ్యవస్థ, అస్పృశ్యత వంటి సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడారు.వితంతువుల పునర్వివాహాలకు మద్దతు ఇస్తూ, బాల్యవివాహాలను తీవ్రంగా వ్యతిరేకించారు. వితంతువుల కోసం ఆశ్రయ గృహాలను ఏర్పాటు చేసి, వారికి కొత్త జీవితం అందించేందుకు కృషి చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండాలని ఆయన బలంగా నమ్మారు.విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని విశ్వసించిన పూలే, దళితులు, బడుగు బలహీన వర్గాలకు విద్యా అవకాశాలు కల్పించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఆయన ఆలోచనలు నేటికీ ప్రేరణగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ, ఆయన సేవలను స్మరించుకోవాలి. ఆయన చూపిన మార్గంలో నడవడమే నేటి భారత పౌరుల బాధ్యతగా భావించాలి.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల

# కార్యాచరణలో భాగంగా యోగా తరగతి నిర్వహణ





**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 10. (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా ప్రణాళిక ప్రగతి పాలన 99 రోజుల కార్యాచరణ"లిలో భాగంగా, హోమియోపతి ఒ ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం కామారెడ్డి జిల్లా యోగ కేంద్రంలో యోగా తరగతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (డిఎం అండ్ హెచ్ ఓ) అధ్యక్షత వహించగా, ఆర్డిఓ వై. వి. గిరి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా స్థాయి అధికారులు వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రగతి పాలన అనేది కేవలం మౌలిక సదుపాయాల అభివృద్ధి మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యాభివృద్ధి కూడా. ఆయుష్ వైద్యం, యోగా మన సంస్కృతిలో అంతర్భాగం. వీటిని ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత ఆరోగ్య శాఖపై ఉంది" అని పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆయుష్ వైద్య విధానాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. యోగా, ఆయుర్వేదం, హోమియోపతి వంటి సంప్రదాయ వైద్య పద్ధతులు ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు జీవనశైలిని మెరుగుపరుస్తాయని, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ మెగా ఆయుష్ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సులభంగా వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు.ప్రజలందరూ యోగా వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో డిఎంఅండ్ హెచ్ ఓ మాట్లాడుతూ, ఆయుష్ వైద్య విధానాల్లో హోమియోపతి, ఆయుర్వేదం, యునాని వైద్యాల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా జీవనశైలి వ్యాధులు (ఎన్సిడిఎస్) నివారణలో యోగా, ప్రాణాయామం కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.అనంతరం ఆయుష్ విభాగం యోగా ఇన్స్ట్రక్టర్ ఆధ్వర్యంలో 45 నిమిషాలపాటు యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో సూక్ష్మ వ్యాయామాలు, తాడాసనం, వృక్షాసనం, భుజంగాసనం వంటి యోగా ఆసనాలు, అనులోమ-విలోమ, భ్రామరీ ప్రాణాయామాలు మరియు ధ్యానం చేయించబడింది. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలపాటు యోగా చేయాలని, తమ పరిధిలో ప్రజలకు యోగా ప్రాముఖ్యతను తెలియజేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్



**నాగిరెడ్డి పేట్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి);** వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదును దృష్టిలో పెట్టుకొని మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ సిబ్బందికి సూచించారు.శుక్రవారం మండలంలోని రాఘవపల్లి గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు.నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు నీళ్లు పట్టాలని అన్నారు.నర్సరీలో మొక్కలకు అట్టలతో పేర్లు గమనించిన ఎంపీడీఓ మొక్కల పేర్లు అట్టలతో కాకుండా నేమ్ ప్లేట్ వేయాలని పంచాయితీ కార్యదర్శికి ఆదేశించారు.అనంతరం ధర్మారెడ్డి గ్రామంలో ఉపాధి హామీ పనులను సందర్శించి.వేసవిలో ఉపాధి హామీ పనులు ఉదయం పూట పనులు చేసుకోవాలని,జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి పని కల్పించాలని,కొలత ప్రకారము పనులు చేసుకోవాలని సూచించారు.వేసవిలో త్రాగునీటి సమస్యలు ఉండకూడదని,పైప్ లైన్ లీకేజీలు ఉన్నచో సంబంధిత అధికారులకు తెలియపరచాలని ట్యాంకులు క్లోరినేషన్ సక్రమంగా చేసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గులపల్లి లక్ష్మి నారాయణ,పంచాయితీ కార్యదర్శి రమేష్,వైద్య సిబ్బంది లావణ్య,సంధ్యారాణి,ఉప సర్పంచ్ జయరాజ్,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్,ఆశా వర్కర్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు

# పూర్తయ్యేలా చూడాలి: పోచారంశ్రీనివాసరెడ్డి

- వ్యవసాయ సలహాదారులు పోచారం సర్పంచులకు దిశా నిర్దేశం



**బాన్సువాడ ఆర్ సి ఎప్రిల్ 10( ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో వేసవికాలం దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ఏర్పాటు చేయాలని నియోజకవర్గంలోని సర్పంచులకు ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో భాగంగా ఆయన మాట్లాడారు.వేసవి కాలం దృష్ట ఎండలు తీవ్రంగా ఉన్నాయని మునుముందు మరింత ఉంటాయని అందువలన పల్లెల్లో తాండాలలో పట్టణాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కావాల్సిన అన్ని ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా పైపులైన్ ఏర్పాటులో కూడా ఎలాంటి జాప్యం చేయకుండా తాగునీటికి దూరంగా ఉన్న పల్లెలు తండాలలో పైప్ లైన్ ద్వారా ఏర్పాటు చేసి సౌకర్యం కల్పించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇందిర మైండ్లు సరిత గతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులతో సంప్రదింపులు చేస్తూ లబ్ధిదారులకు అవసరమైన ఇసుక సిమెంటు సలాక ఇతరత్రా అన్ని సౌకర్యాలు కల్పించి పూర్తి చేయాలని ఆయన సర్పంచులకు తెలియజేశారు. నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి సమస్యలున్న తక్షణమే అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పోచంపాడ్‌లో ఘర్షణ

యువకుడు హత్య - నిందితులు అరెస్ట్

**మెండోర:ఏప్రిల్/ 10 (ప్రజా జ్యోతి):** మెండోర పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచంపాడ్ గ్రామంలో పూర్వ విభేదాలు, డబ్బుల వ్యవహారం కారణంగా జరిగిన ఘర్షణ ఒక యువకుడి మృతికి దారితీసింది.పోలీసుల వివరాల ప్రకారం, ఏప్రిల్ 6వ తేదీ రాత్రి సుమారు 8 గంటల సమయంలో వేముల నర్సింలు (46), వేముల ఉదయ్, వేముల కిషోర్, కోట అరవింద్, ఆలకుంట చందు పోచంపాడ్ గ్రామానికి చెందిన వారు మూకుమ్మడిగా రిషిక్‌పై కట్టెలు మరియు కత్తితో దాడి చేశారు.ఈ దాడిలో వేముల నర్సింలు కత్తితో కడుపులో పొడవడంతో రిషిక్ తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని ఆసుపత్రికి తరలించగా, ఏప్రిల్ 7వ తేదీ ఉదయం 01:16 గంటలకు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఫిర్యాదు మేరకు మెండోర పోలీస్ స్టేషన్లో ఎస్సై సుహాసిని క్రైం నం. 34/2026 గా కేసు నమోదు చేసి, భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్లు 103(1), 109(1) ఆర్/డబ్ల్యూ 3(5) కింద దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా వేముల నర్సింలు, వేముల ఉదయ్‌లను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిసింది. అనంతరం కోట అరవింద్, ఆలకుంట చందులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.నిందితుల సూచన మేరకు పోలీసులు నేరానికి ఉపయోగించిన కత్తి, రక్తపు మరకలతో ఉన్న షర్ట్, దాడికి ఉపయోగించిన కట్టెలు, బజాజ్ పల్సర్ బైక్ (టిఎస్-16-ఎఫ్ సి-9621), ఎర్టిగా కారు (టిఎస్-01- ఇ హెచ్-6441)లను స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు చేసిన నిందితులను ఈరోజు ఉదయం కోర్టులో హాజరు పరచగా, వారికి రిమాండ్ విధించబడిందని ఆర్మూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి వెల్లడించారు.

## అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్లు

# పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 10 (ప్రజా జ్యోతి)** మాతా-శిశు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి తెలిపారు. గ్రామీణస్థాయిలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్, అర్బన్ సీడీపీవోలు జ్యోతి, సౌందర్యల ఆధ్వర్యంలో దాదాపు 200 మంది అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంగన్వాడీ టీచర్లు పిల్లలను తమ సొంత పిల్లలుగా భావించి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. పిల్లలు, గర్భిణీ స్త్రీలకు అందించే పౌష్టికాహారంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇప్పటికే నియోజకవర్గంలో 26 కొత్త అంగన్వాడీ భవనాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో మరిన్ని భవనాలు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిచ్‌పల్లి, ధర్పల్లి, ఇందల్వాయి సూపర్వైజర్లు మమత, బుజ్జి, సరిత, సునీత, బ్లాక్ కోఆర్డినేటర్ రంజిత్‌తో పాటు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఘన్‌పూర్‌లో

# చెత్త సేకరణ వాహనం ప్రారంభం

- గ్రామస్తులను అభినందించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి




**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 10 (ప్రజా జ్యోతి)** డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్ గ్రామపంచాయతీలో చెత్త సేకరణ కోసం రూ.10 లక్షలతో కొనుగోలు చేసిన నూతన వాహనాన్ని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రవికిరణ్, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు వాసుబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని గ్రామ పాలకవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన గ్రామస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ షేక్ ఖాదర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండలో విద్యుత్ స్తంభాల మరమ్మతులు




**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 10 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో లూజు లైన్లు, చిన్న విద్యుత్ స్తంభాల మరమ్మతు పనులు చేపట్టారు. ఎస్సీ వాడలో రహదారి పక్కన ఉన్న స్తంభాలు బస్సులు, లారీలకు ప్రమాదకరంగా మారడంతో అధికారులు చర్యలు ప్రారంభించారు. చిన్న స్తంభాల స్థానంలో 9 ఫీట్ల ఎత్తైన కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి భద్రతను పెంచుతున్నామని విద్యుత్ శాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం



**కమ్మర్‌పల్లి ఏప్రిల్ 10,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం కొనసముందర్ గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ బెజ్జారపు రాకేష్. ఎంపీఓ సదాశివ్ తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహాన్ని తీర్చేందుకు పాలకవర్గం ఆధ్వర్యంలో చలివేంద్రం నీ ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయాలను అన్నారు సర్పంచ్ బెజ్జాలపు రాకేష్ మాట్లాడుతూ గ్రామస్తులకు. రైతులకు . బాటసారిలకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బలేరావ్ శంకర్. కార్యదర్శి శ్రీనివాస్. వార్డు సభ్యులు కరిపే శేఖర,మేకల శ్రీనివాస్, కారోబార్ మోహన్,వీఆర్ఏ సాజిత్ తదితరులు పాల్గొన్నారు

# 100 కోట్ల కుంభకోణం ఆరోపణలు నిరాధారం




**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 10 (ప్రజా జ్యోతి)** తెలంగాణ యూనివర్సిటీలో డిపాజిట్లలో రూ.100 కోట్ల కుంభకోణం జరిగినట్లు ప్రచురితమైన వార్తలు పూర్తిగా నిరాధారమని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. యాదగిరిరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరి స్పష్టం చేశారు. అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. విశ్వవిద్యాలయంలో పరీక్షల విభాగం, అకడమిక్ ఆడిట్, యూనివర్సిటీ కళాశాలల అప్లికేషన్‌లకు సంబంధించిన ఖాతాల్లో గతంలో తక్కువ వడ్డీ రేట్లతో ఫిక్స్‌డ్ డిపాజిట్లు పెట్టబడినట్లు పేర్కొన్నారు. అవే డిపాజిట్లు ఆటో రీన్యువల్ అవుతూ కొనసాగుతున్న నేపథ్యంలో, అధిక వడ్డీ లభించే విధంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేక 444 రోజుల డిపాజిట్ పథకంలో 7.25 శాతం వడ్డీకి మార్చినట్లు వివరించారు. డిపాజిట్లకు సంబంధించిన పూర్తి వివరాలు సంబంధిత విభాగాధికారుల వద్ద ఉన్నాయని, ఇందులో ఎలాంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేశారు. డిపాజిట్లలో ఒక్క రూపాయి వ్యత్యాసం వచ్చినా రిజిస్ట్రార్‌గా తాను పూర్తి బాధ్యత వహిస్తానని తెలిపారు.యూనివర్సిటీ భూముల అంశంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖతో కలిసి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో కేసు వేయడానికి ఈసీ అనుమతి తీసుకుని అడ్వకేట్‌ను నియమించినట్లు వెల్లడించారు. ఈ విషయంలో అధికారులు ఎలాంటి అలసత్వం చూపలేదన్నారు. 2014 నియామకాలు, పదోన్నతుల విషయంలో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలు, హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఈసీ అనుమతితోనే నిర్ణయాలు తీసుకుంటామని, ఇందులో వ్యక్తిగత నిర్ణయాలకు స్థానం లేదని స్పష్టం చేశారు.

# 'ప్రజాజ్యోతి' కథనానికి స్పందన




ప్రజాజ్యోతి
10 Apr 2026 - Page 8
పరి'శుభ్రత'కు
పాతరేస్తూ వ్యాపారుల ఇష్టారాజ్యం!

పారిశుద్ధ్యానికి 'ప్రాణం' పోసిన ఆర్టీసీ అధికారులు
స్వయంగా రంగంలోకి దిగిన డిపో సిబ్బంది.!



**నర్సాపూర్, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)** పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యపై 'ప్రజాజ్యోతి' దినపత్రికలో శుక్రవారం 'పరిశుభ్రతకు పాతరేస్తూ.. వ్యాపారుల ఇష్టారాజ్యం' అనే శీర్షికన ప్రచురితమైన వార్తకు సానుకూల స్పందన లభించింది. అయితే, ఈ విషయంలో మున్సిపల్ విభాగం తమకేమీ పట్టనట్లు వ్యవహరించగా, ఆర్టీసీ అధికారులు మాత్రం బాధ్యతగా స్పందించడం గమనార్హం. బస్టాండ్ ఆవరణలోని మూత్రశాలల వద్ద గత కొంతకాలంగా కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది. దీనివల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై పత్రికలో వచ్చిన కథనాన్ని చూసిన ఆర్టీసీ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టారు. మున్సిపల్ సిబ్బంది కోసం వేచి చూడకుండా, తమ సిబ్బందితోనే చెత్తను ఒకచోట చేర్చి కాల్చివేశారు.

**స్వచత కోసం కాల్చివేత.. పట్టనట్లు అధికారులు**

పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైందని, దీనిపై మున్సిపల్ అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని నర్సాపూర్ ఆర్టీసీ డిపో ఇంచార్జ్ లక్ష్మణ్ ఆరోపించారు. అధికారులు పట్టించుకోకపోవడంతో చేసేదేమీ లేక ప్రయాణికుల ఆరోగ్యం దృష్ట్యా పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తమ సిబ్బందితోనే కాల్చివేయల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

## మద్యం మత్తులో ఆటో
# నడిపిన డ్రైవర్‌కు 10,000 భారీ జరిమానా



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 10:** తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహిస్తున్న ప్రత్యేక వాహనాల తనిఖీలలో భాగంగా మరో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు వెలుగులోకి వచ్చింది. దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన నర్సింలు మద్యం సేవించిన ఆటో నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. పోలీసులు వెంటనే అతన్ని అదుపులోకి తీసుకుని మెదక్ మొబైల్ కోర్టులో హాజరుపరచగా, కోర్టు తీవ్రంగా పరిగణించి 10,000 జరిమానా విధించిందని తూప్రాన్ ఎస్ఐ-2 యాదగిరి తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల మీ ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం కలుగుతుందని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరిస్తున్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షితంగా ప్రయాణించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ బిగించి సమస్య తీర్చి
# హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు

- దశలవారీగా గ్రామాభివృద్ధి చేస్తా - సర్పంచ్ పెరుమాండ్ల కాడి యశోద బాలకృష్ణ



**కొడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్10** మండల పరిధి పాంపల్లి గ్రామంలో ఒకటవ వార్డు లో గా గత కొన్ని సంవత్సరాలుగా సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ 10 కెవి కావడంతో తీవ్రంగా కరెంటు సమస్యతో కాలనీ ప్రజలు ఇబ్బంది పడ్డారు. గ్రామ సర్పంచ్ పెరుమండ్ల కాడి యశోద బాలకృష్ణ దృష్టికి లో వోల్టేజ్ కరెంటు సమస్యను కాలనీ వాసులు తీసుకురాగా వెంటనే స్పందించిన సర్పంచ్ విద్యుత్ అధికారులతో చర్చించి శుక్రవారం 25 కే.వి సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ బిగించారు. దీంతో కరెంటు సమస్యలు తొలగిపోవడంతో కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ యశోద బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దశలవారీగా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. సర్పంచ్ గా గెలుపొందిన వెంటనే గ్రామంలో తన సొంత నిధులతో గ్రామ ప్రధాన వీధుల గుండా ప్రత్యేక పైప్ లైన్ బిగించి నీటిని అందించడం జరిగింది అన్నారు అలాగే గ్రామంలో వీధిలైట్లు శాశ్వతంగా ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .హనుమాన్ టెంపుల్ వద్ద సీసీ కెమెరా బిగించడం జరిగిందన్నారు. గ్రామంలో మూడుచోట్ల సీసీ రోడ్లు వేయడం జరిగిందన్నారు ప్రాథమిక పాఠశాల ప్రవారిగోడ నిర్మాణ దశలో ఉందన్నారు నాణ్యత ప్రమాణాలు దృష్టిలో ఉంచుకొని పనులు చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే గ్రామానికి అవసరమయ్యే పనులను గుర్తించి దశలవారీగా గ్రామ ప్రజల సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్యనారాయణ, వార్డు సభ్యులు ,గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రం
# ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

మునుపెన్నడూ లేని విధంగా ధాన్యం కొనుగోలు

సన్న రకం వడ్లకు 500 బోనస్: పిసిసి కిషన్ కోఆప్షన్ చోటు మియా

**ప్రజా జ్యోతి రేగోడు ( ఏప్రిల్ 10):** రేగోడ్ మండల పరిధిలోని 1) రేగోడ్, 2) కొత్వాల్ పల్లి 3) చౌదరి పల్లి గ్రామ సంఘాలలో ఐకేపీ తరపున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబర రావు, పిసిసి మున్నూరు కిషన్, కోఆప్షన్ చోటు మియా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల తహసీల్దార్ దత్తు రెడ్డి ,ఎంపీడీఓ - యం. సీతా రావమ్మా,-ఐకెపి ఏపీఎం సాయిలు, అగ్రికల్చర్ ఏ ఈ ఓ భూలక్ష్మి, కొత్వాల్ పల్లి సర్పంచ్ ఎం సంగమ్మ , చౌదరి పల్లి సర్పంచ్ ఆర్ సురేందర్ , మాజీ ఎంపిటిసి మన్నే నరేందర్ , వట్పల్లి మార్కెట్ డైరెక్టర్ కే. శ్రీధర్ ఎంఏ ఫాజిల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చిదే కృష్ణ, మండల ఉపాధ్యక్షులు దుద్దాల మల్లికార్జున్, మున్నూరు కృష్ణ,సీసీ లు రాములు, కిష్టయ్య రేగోడ్, కొత్వాల్ పల్లి, చౌదరిపల్లి గ్రామ సంఘాల ఐకేపీ మార్కెటింగ్ కమిటీ సభ్యులు, రైతులు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా హోమియోపతి దినోత్సవం

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నేడు హోమియోపతి దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో హోమియోపతి మరియు యోగ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా హోమియోపతి పితామహుడు హెనెన్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. ఇందులో భాగంగా ఆయుష్ యోగ శిక్షకులు మద్దెల భరత్ అక్కడికి హాజరైన కౌన్సిలర్లు వైద్య సిబ్బంది మరియు అధికారులకు యోగా శిక్షణకు పై అవగాహన కల్పించారు. ముందుగా వారితో ప్రార్థన చేయించి తర్వాత ధ్యానం చేయిస్తూ దానివల్ల మనిషి మానసికంగా ఎంత వృద్ధి చెందుతాడో తెలపడం జరిగింది. తదనంతరం ప్రాణాయామం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ ప్రాణాయామం చేసేటప్పుడు పాటించే నిబంధనల గురించి వివరించడం జరిగింది. దైనందిన జీవితంలో ఆసనాల వల్ల మానవ శరీరానికి ఎంత ఉపయోగం కలుగుతుందో మరియు ఎలా చేయాలో చూపించారు. కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ గణేష్, చైర్మన్ లావణ్య నాగరాజు, వైస్ చైర్మన్ నవనీత గణేష్, కౌన్సిలర్లు ప్రవీణ్, మాధవి, చరిత, శంకర్ గౌడ్, రంజిత్, సందీప్, స్వప్న, రవి, శ్యామల, మేనేజర్ రఘువరన్, వైద్య సిబ్బంది వెంకటేశం మరియు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

- అరైవ్ అలైవ్ వీక్' కార్యక్రమం విజయవంతం చేద్దాం - ఎస్పీ డివి శ్రీనివాసరావు




**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 10 :** రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న "అరైవ్ అలైవ్ వీక్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పిలుపుని చ్చారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్ర మంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని ఎస్పీ తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజలు చురుకుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన 8--9 మంది సభ్యులతో రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. రిటైర్డ్ టీచర్లు, వైద్యులు, ఆశా/అంగన్‌వాడీ సిబ్బంది, యువజన సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులను సభ్యులుగా చేర్చి, కనీసం ముగ్గురు మహిళలకు ప్రాధాన్యం ఇస్తారు. రోడ్డు భద్రతపై ప్రమాణ స్వీకారం నిర్వహించి, గుంతలు పూడ్చడం, ఓపెన్ వెల్స్ మూసివేయడం, పొదలు తొలగించడం వంటి చర్యలు చేపడతారు. అవగాహన కోసం వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయనున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించేందుకు ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహి స్తారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే జంక్షన్లను గుర్తించి జీబ్రా క్రాసింగ్‌లు, లేన్ మార్కింగ్‌లు పునరు ద్ధరిస్తారు. బ్లాక్ స్పాట్స్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, వార్నింగ్ బోర్డులు, లైటింగ్ మెరుగుదల చేపడతారు. విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, సురక్షిత రోడ్డు దాటే విధానంపై ప్రదర్శనలు నిర్వహిస్తారు. స్కూల్ ప్రాంగణాల్లో వార్నింగ్ బోర్డులు ఏర్పాటు చేసి హ్యూమన్ చైన్ కార్యక్రమా లు చేపడతారు. పిల్లల ద్వారా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారు. సోషల్ మీడియా ద్వారా రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపడతారు. డ్రైవర్ల లైసెన్సులు, వాహన పత్రాలు తనిఖీ చేసి ఆటో రిక్షాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తారు. ఓవర్‌లోడింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటారు. రోడ్డు ప్రమాదాల సమయంలో అత్యవసర స్పందనపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు. పోలీస్, అంబులెన్స్ సిబ్బంది, వాలంటీర్లకు ఫస్ట్ ఎయిడ్, గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తారు. ట్రాఫిక్ ఉల్లంఘనదారులకు జరిమానాల బదులు కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. స్కూల్ బస్సుల భద్రత తనిఖీలు చేసి, స్కూల్ జోన్‌లలో జీబ్రా క్రాసింగ్‌లు, సూచికలు ఏర్పాటు చేస్తారు. "స్లో డౌన్ -- స్కూల్ జోన్" వంటి హెచ్చరికల ద్వారా విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. "స్పీడ్ తగ్గించు -- జీవితం కాపాడు", "జాగ్రత్తగా నడపు -- సురక్షితంగా చేరుకో" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

## ముదిరాజ్ బిడ్డల ఆత్మగౌరవ
# పోరాటాన్ని అణిచివేయడం ప్రభుత్వ నిర్బంధమే

- వడ్డేపల్లి శివకుమార్ ముదిరాజ్ రేగోడు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు





**ప్రజా జ్యోతి రేగోడ్ (ఏప్రిల్ 10):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా, ముదిరాజులను బీసీ-డీ (దీజ-ణ) నుండి బీసీ-ఏ (దీజ-ూ)లోకి చేరుస్తామన్న ఎన్నికల హామీనివెంటనే అమలు చేసే విధంగా, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క ముదిరాజ్ కులస్తులకు మత్స పారిశ్రామిక సంఘంలో ఎలాంటి షరతులు లేకుండా సభ్యత్వాన్ని కల్పించాలని ఈరోజు గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన ముదిరాజ్ నాయకులను, కార్యకర్తలను రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రేగోడ్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వడ్డేపల్లి శివకుమార్ అన్నారు. హక్కుల కోసం పోరాడుతుంటే అక్రమ అరెస్టులతో అణిచివేయాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. మాట తప్పిన కాంగ్రెస్:ఎన్నికల మేనిఫెస్టోలో ముదిరాజుల వర్గీకరణ మార్పుపై ఇచ్చిన హామీ కేవలం ఓట్ల కోసమేనా? రెండు ఏళ్లు దాటినా ఈ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం ముదిరాజ్ సమాజాన్ని వంచించడమే. అణచివేత ధోరణి: తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా నిరసన తెలపడానికి వెళ్తున్న వారిని అర్ధరాత్రి నుంచి ఇళ్లల్లోనే గృహనిర్బంధం చేయడం, పోలీస్ స్టేషన్లకు తరలించడం ప్రభుత్వ పిరికిపంద చర్య. రాజకీయ, ఆర్థిక వివక్ష: తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులను రాజకీయంగా, ఆర్థికంగా ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. విద్య, ఉద్యోగాల్లో తగిన ప్రాధాన్యత కల్పించకపోవడం వల్ల మా బిడ్డల భవిష్యత్తు అంధకారమవుతోంది. ప్రభుత్వానికి హెచ్చరిక: లాఠీలతోనూ, అరెస్టులతోనూ ఉద్యమాలను ఆపలేరు. ముదిరాజుల ఆగ్రహానికి గురైన ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి వీడి వెంటనే వర్గీకరణ ప్రక్రియను చేపట్టాలి.

**డిమాండ్లు:**

1 బీసీ-డీ నుండి బీసీ-ఏ కి మార్చే ప్రక్రియపై ప్రభుత్వం స్పష్టమైన కాలపరిమితితో కూడిన ప్రకటన చేయాలి. 2. ముదిరాజులకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన వాటా కల్పించాలి. ముదిరాజుల ఆత్మగౌరవం కోసం, మా హక్కుల సాధన కోసం ఈ పోరాటం ఆగదు. ప్రభుత్వం దిగివచ్చే వరకు మా ఉద్యమం కొనసాగుతూనే ఉంటుంది. అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రవీందర్ ముదిరాజ్ మాజీ సర్పంచ్ బాదనపల్లి నరసింహులు ముదిరాజ్ ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు పుట్టి దుర్గయ్య ముదిరాజ్, సంఘం మండల నాయకులు బోయినీ దత్తు, కర్ణకోటి మహేష్ ,రేగోడు గ్రామ అధ్యక్షుడు గొండ్ల బసవేశ్వర ముదిరాజ్, భిక్కనూరు నవీన్ ముదిరాజ్, బోయిని సతీష్ ముదిరాజ్ దోసపల్లి అరవింద్ గోండ్ల రమేష్ ముదిరాజ్

# ఘనంగా హోమియోపతి దినోత్సవం



**ప్రజా జ్యోతి రామాయంపేట ఏప్రిల్ 10** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నేడు హోమియోపతి దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో హోమియోపతి మరియు యోగ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా హోమియోపతి పితామహుడు హెనెన్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. ఇందులో భాగంగా ఆయుష్ యోగ శిక్షకులు మద్దెల భరత్ అక్కడికి హాజరైన కౌన్సిలర్లు వైద్య సిబ్బంది మరియు అధికారులకు యోగా శిక్షణకు పై అవగాహన కల్పించారు. ముందుగా వారితో ప్రార్థన చేయించి తర్వాత ధ్యానం చేయిస్తూ దానివల్ల మనిషి మానసికంగా ఎంత వృద్ధి చెందుతాడో తెలపడం జరిగింది. తదనంతరం ప్రాణాయామం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ ప్రాణాయామం చేసేటప్పుడు పాటించే నిబంధనల గురించి వివరించడం జరిగింది. దైనందిన జీవితంలో ఆసనాల వల్ల మానవ శరీరానికి ఎంత ఉపయోగం కలుగుతుందో మరియు ఎలా చేయాలో చూపించారు. కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ గణేష్, చైర్మన్ లావణ్య నాగరాజు, వైస్ చైర్మన్ నవనీత గణేష్, కౌన్సిలర్లు ప్రవీణ్, మాధవి, చరిత, శంకర్ గౌడ్, రంజిత్, సందీప్, స్వప్న, రవి, శ్యామల, మేనేజర్ రఘువరన్, వైద్య సిబ్బంది వెంకటేశం మరియు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగ మిత్రను
# యువత సద్వినియోగం చేసుకోవాలి

- తొగుట సిఐ ఎస్కే లతీఫ్
- మండల సర్పంచులు, ఉపసర్పంచ్‌లతో తొగుట సిఐ, ఎస్సై సమావేశం



**తొగుట, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** సిద్దిపేట కమీషనర్ అఫ్ పోలీస్ ఎంతో ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన పోలీస్ ఉద్యోగ మిత్ర (జాబ్ మేళా)ను మండల పరిధిలోని యువత సద్వినియోగం చేసుకోవాలని తొగుట సిఐ ఎస్.కే లతీఫ్, ఎస్సై రవికాంత్ లు సూచించారు. ఉద్యోగమిత్ర, మన పోలీస్ మన ఊరు, సిద్దిపేట నిఘా నేత్ర కార్యక్రమాలపై శుక్రవారం తొగుట పోలీస్ స్టేషన్ ఆవరణలో తొగుట మండలం పరిధిలో గల సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లతో సిఐ, ఎస్సైలు సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగ మిత్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్న నిరుద్యోగ యువత ప్రతి ఒక్కరూ ఉద్యోగ మిత్ర క్యూ ఆర్ కోడ్ ద్వారా తమ యొక్క వివరాలు నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని తెలిపినారు. మన పోలీస్ మన ఊరు, సిద్దిపేట పోలీస్ నిఘా నేత్ర కార్యక్రమాలలో భాగంగా ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటులో తమవంతు సహాయ సహకారాలు అందించాలని సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సూచించారు. అంతే కాకుండా గ్రామంలో యువత మద్యానికి, మత్తు పదార్థాల బారిన పడకుండా అందరు కృషి చేయాలని, యువత క్రీడలవైపు మళ్లేల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అదేవిదంగా ప్రతి గ్రామ పోలీస్ అధికారులు గ్రామలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామంలోని ప్రజలను భాగస్వామ్యం చేయాలనీ కోరారు. ప్రతి గ్రామ పోలీస్ అధికారి గ్రామలో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలతో సన్నిహిత సంబంధం కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొగుట మండలంలోని పలు గ్రామాలకు చెందిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జననేతకు జన్మదిన వేడుకలు

- ఘనంగా కౌన్సిలర్ తునికి సురేష్ జన్మదిన సంబరాలు
- శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించిన నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** గత కొన్ని సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యల తన సమస్యల భావించి నిరంతరం పరిష్కరించి, ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో ప్రజల ఆకాంక్షతో గెలుపొందిన



14వ వార్డ్ కౌన్సిలర్ తునికి సురేష్ జన్మదిన సంబరాలు ఘనంగా కార్యకర్తలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్లు ఇలాగే ప్రజలకు సేవ చేయాలని కో ం ు క ు ం టూ ఆశీర్వదించారు. అనంతరం దుబ్బాక నియోజకవర్గం



కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి 14వ వార్డ్ కౌన్సిలర్ తునికి సురేష్ ని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించినప్పుడే ఏ వ్యక్తి అయినా గొప్ప నాయకుడు అవుతాడని ఆయన తెలిపారు. తునికి సురేష్ ఇలాంటి జన్మదిన వేడుకలు జీవితంలో మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి తునికి సురేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట మచ్చ శ్రీనివాస్, కడవెరుగు గోపి, తుమ్మ భాస్కర్,శంకర్, సంద్రంగు శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణే ప్రథమ లక్ష్యం..

రోల్ మోడల్ గా కరీంనగర్ నిలుస్తుంది..

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణే ప్రథమ లక్ష్యంగా వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రత్యేక కృషి చేస్తున్నామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో కరీంనగర్ జిల్లా రోల్ మోడల్ గా నిలుస్తుందని తెలిపారు.శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రోడ్డు భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఆర్ అండ్ బి, ఆర్టీసీ, వైద్య ఆరోగ్యశాఖతో పాటు పలు శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలపై పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ర్యాష్ డ్రైవింగ్.. మద్యం తాగి వాహనాలు నడపడం ట్రాఫిక్ రూల్స్ పాటించకపో వడం మానవ తప్పిదాల వల్లే అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సిపి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 13 వ తేదీ నుంచి అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని చేపడుతున్నదని పేర్కొన్నారు. ఇందులో ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించడమే లక్ష్యంగా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తామని ట్రాఫిక్ రూల్స్ పై గ్రామాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి చైతన్యవంతులను చేస్తామని తెలిపారు. పక్క ప్రణాళికతో మండలాలు గ్రామాల వారికి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రజలందరూ సహకరించాలని జిల్లా




కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అత్యధికంగా మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ట్రాఫిక్ రూల్స్ వాహనదారులు పాటించాలని కోరారు. విధిగా హెల్మెట్ సీటు బెల్టు తోపాటు ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్న ప్రాంతాల్లో పోలీసు ఆర్ అండ్ బి ఇతర శాఖల అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు అరైవు అలైవు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రత్యేక కృషి చేయాలన్నారు. గ్రామాలు మండలాల వారిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ప్రజలందరికీ రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకో వాల్సిన చర్యలపై సామాజికంగా బాధ్యత మరింత పెరిగేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తామన్నారు.

పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ వాహనదా రులు ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాల న్నారు. వాహనదారులు హెల్మెట్ సీటు బెల్టు ధరించాలని మద్యం తాగి వాహనాలు నడపవద్దని పేర్కొన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.మొదటిరోజు (13వతేది సోమవారం) ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు ప్రమాదాల నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు 14వ తేదీన బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించు కొని అంబేద్కర్ విగ్రహాల వద్ద వాహనదారులు, విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా సామూహిక ప్రమాణ స్వీకార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. 15వ తేదీన ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, అక్కడ తక్షణమే
హెచ్చరిక బోర్డులు, జీబ్రా క్రాసింగ్స్ రోడ్ మార్కింగ్స్‌ను పునరుద్ధరించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. 16వ తేదీన పాఠశాలల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు, చిన్నతనం నుంచే ట్రాఫిక్ క్రమశిక్షణ అలవడేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు . ఆటో, బస్సు, లారీ డ్రైవర్లకు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి, హెల్మెట్.. సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతను వివరించాలన్నారు. 17వ తేదీన ప్రమాదం జరిగిన మొదటి గంట (గోల్డెన్ అవర్) లో బాధితులకు అందించాల్సిన ప్రాథమిక చికిత్స, సహాయంపై ప్రజలకు వివరించాలని తెలిపారు. అదేవిధంగా 17వ తేదీన కరీంనగర్ పోలీస్ పోలీసు పేరేడ్ గ్రౌండ్లో పెద్ద ఎత్తున కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. 18వ తేదీన వారంలో ఒక రోజు ట్రాఫిక్ ఉల్లంఘనపై జరిమానాలు విధించకుండా, కేవలం కౌన్సెలింగ్ ద్వారా వాహనదారుల్లో మార్పు తీసుకురా వడం జరుగుతుందని సిపి తెలిపారు. రహదారి భద్రత అనేది కేవలం పోలీస్ బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుడి ప్రధాన బాధ్యత అని సిపి పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ వెంకటరమణ, డిఎంహెచ్వో వెంకటరమణ, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, ట్రాఫిక్ ఏసిపి యాదగిరి స్వామి, ఆర్టీసీ ఆర్ అండ్ బి విద్యాశాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 10( ప్రజాజ్యోతి ) భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో యూకేజీ పూర్తి చేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సెర్మని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశ



నుండే విషయాలపై సమగ్ర అవగాహన కల్పించడం, విశ్లేషణాత్మకంగా బోధించడం అత్యంత అవసరమని తెలిపారు. గ్రాడ్యుయేషన్ సెర్మని అనేది ఒక తరగతి నుంచి మరొక తరగతికి ప్రవేశించే సందర్భంలో జరుపుకునే ప్రత్యేక వేడుక అని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేయడంతో పాటు నృత్య ప్రదర్శనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ప్రదర్శనలు కార్యక్రమా నికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచడం, అభ్యాసాన్ని ఆనందదాయకంగా మార్చడం, వారి అభివృద్ధిని గుర్తించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. వార్షిక ప్రణాళికలో భాగంగా ప్రత్యేక పథకాలు రూపొందించి విద్యార్థులకు అన్ని విషయాలపై సమగ్ర పరిజ్ఞానం అందిస్తున్నామని పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు పై తరగతులపై ఆసక్తిని రెట్టింపు చేస్తాయని డాక్టర్ నరేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శాతవాహన రసాయన శాస్త్ర విద్యార్థుల క్షేత్ర పర్యటన*

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 10( ప్రజాజ్యోతి ) శాతవాహన రసాయన శాస్త్ర విభాగ ద్వితీయ సంవత్సర విద్యార్థులు క్షేత్ర పర్యటనకై హైదరాబాదులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ లో పరిశోధన శాలలను సందర్శించడానికి బయలుదేరారు. ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనపై అవగాహన పెంచుకొని తమ భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని ముఖ్యంగా రసాయన శాస్త్రంలో




పరిశోధనల విశృతి చాలా పెద్దదని దీనివలన వివిధ రంగాలలో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలియజేస్తూ మరిన్ని మెలుకువలు నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు అధ్యాపకులతో కలిసి హైదరాబాద్ లో తార్నాక సమీపంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ లో పర్యటించి వివిధ రకాల పరిశోధన పద్ధతులను చూసి రసాయన శాస్త్రంలో పదార్థాల అనునిర్మాణము, స్వచ్ఛత, వాటి అయస్కాంత ధర్మాల ఆధారంగా నిర్ణయించే సాంకేతికతను, అను పదార్థాల ద్రవ్యరాశి నిష్పత్తులను గురించి, కృత్రిమ సామాన్య మేధస్సును ఉపయోగించి చేసే పరిశోధనలను, బయోగ్యాస్ ప్లాంట్ల ఉపయోగాల అభివృద్ధి మొదలైన అంశాలపై మెలుకువలు నేర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర అధ్యాపకులు డా.ఎం సరసిజ, డా.రాజు, డా.మధు, డా.మల్లారెడ్డి బోధనేతర సిబ్బంది ఖాలిద్ ద్వితీయ సంవత్సర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

చొప్పదండి ,ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండల కేంద్రానికి చెందిన కీర్తి శంకరయ్య ( 50)



గురువారం అనారోగ్యంతో మృతి చెందగా అంత్యక్రియల ఆర్థిక సాయం కోసం స్థానిక రామకృష్ణ సేవా సమితిని సంప్రదించారు. దీనికి స్పందించిన స్థానికుడు రోడ్డవేణి శ్రీనివాస్ రు .5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు కనకయ్య,11 వార్డు కౌన్సిలర్ పిట్టల వెంకటేష్, మండల విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 6క్వింటాల్ రేషన్ బియ్యం పట్టివేత.....

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణ పూర్ గ్రామంలో అనరాసి నరసింహులు తన సొంత ఆటోలో ప్రభుత్వ పంపిణీ చేసిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా ప్రభుత్వ అనుమతి లేకుండా తరలిస్తుండగా రాగట్లపల్లె గ్రామం వద్ద పోలీసులు పట్టుకొని 6క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని దాదాపు విలువ 6000 ఉంటాయి .అనుమతి లేకుండా తీసుకెళ్తున్న బియ్యాన్ని పోలీసులు స్వాధీరపరచుకొని ఆటోను సీజ్ చేసినట్టు ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.



## ఉమ్మడి ఆస్తిని వారసులకు తెలియకుండా అక్రమ పేరు మార్పిడి

-మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి పై కఠిన చర్యలు తీసుకోవాలి

-బాధితుడు లక్కిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి

గంభీరావుపేట ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట గ్రామ పంచాయతీలో నిబంధన లకు విరుద్ధంగా అక్రమ పేరు మార్పిడిలు జరుగుతున్నాయని, దీనికి బాధ్యులైన అధికారు లపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు లక్కిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో తన నివాసంలో పత్రిక విలేకరులతో జగదీశ్వర్ రెడ్డిమాట్లాడుతూ, గంభీరావుపేట లోని హౌస్ నెంబర్. 1-3-27 గల ఇల్లు తన తండ్రి దివంగత లక్కిరెడ్డి ఎల్లారెడ్డి ఆస్తి అని అన్నారు.గతేడాది గ్రామ పంచాయతీలో వారసులందరికీ సమాచారం ఇవ్వకుండా ఎటువంటి రికార్డుల మార్పిడి చేయవద్దని రాతపూర్వక ఫిర్యాదు అధికారులంద రికి ఫిర్యాదుచేశానని, .ఫిర్యాదును పట్టించుకో కుండా గ్రామ పంచాయతీ ఈఓ వినీల్ రెడ్డి, తన తమ్ముడి కుమారుడైన సుస్రత్ రెడ్డి పేరు మీద ఆస్తిని మ్యూటేషన్ చేశారని ఆరోపించారు. ఏ ప్రాతిపదికన మ్యూటేషన్ చేశారుఅని ఈఓను నిలదీయగా, సమాధానం చెప్పలేకపోయారని, ఆ తర్వాత తిరిగి ఆస్తిని తన తండ్రి ఎల్లారెడ్డి పేరు మీదకు మార్చినట్లు తెలిపారు.75 ఏళ్ల వయసులో తనకు చట్టపరంగా రావాల్సిన వాటా కోసం పోరాడుతుంటే, అధికారులు ఇలా ఏకపక్షంగా వ్యవహరించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈవో వినీల్ రెడ్డిని వివరణ కోరగా జగదీశ్వర్ రెడ్డి తమ్ముడి కొడుకు సుస్రత్ రెడ్డి వద్ద రిజిస్టర్డ్ 'విల్లింగ్ డీడ్' ఉందని, దాని ఆధారంగానే వారు ఆన్‌లైన్‌లో మ్యూటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు సమయంలో డెత్ సర్టిఫికెట్ లేదని చెప్పడంతో, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి మ్యూటేషన్ ప్రక్రియ పూర్తి చేశామని పేర్కొన్నారు. జగదీశ్వర్ రెడ్డి ఫోన్లో సంప్రదించారని, అన్ని డాక్యుమెంట్ తీసుకు రమ్మని చెప్పామని, జగదీశ్వర్ రెడ్డి గతంలోనే దరఖాస్తు చేశాడని, అప్పుటి ఈవో రికార్డు చేయలేదనిగుర్తించామన్నారు. పాత దరఖాస్తు పెండింగ్‌లో ఉన్నందున, ప్రస్తుతం సుస్రత్ రెడ్డి పేరు మీద చేసిన మ్యూటేషన్‌ను రద్దు చేశామని స్పష్టం చేశారు. ఇది కేవలం సమాచారం తెలియక జరిగిన పొరపాటని, ప్రస్తుతం ఆస్తిని తిరిగి తండ్రి పేరు మీదకు మార్చామని అన్నారు . ఇరు వర్గాలను న్యాయస్థానంలోనే తేల్చుకోవాలని



సూచించినట్లు ఈఓ తెలిపారు. బాధితుడు లక్కిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని, దీని వెనుక ఎంత పెద్ద నాయకులు ఉన్న వారిపైన కూడా చర్యలు తీసుకోవాలనిఅధికారులను కోరారు.

## ముస్తాబాద్‌లో ఘనంగా ప్రారంభమైన కెసిఆర్ కప్ - 2026 క్రికెట్ టోర్నమెంట్

ముస్తాబాద్, ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి ): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో శుక్రవారంరోజు నుంచి కెసిఆర్ కప్ – 2026 క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఎదురుగా ఉన్న సమ్మక్క-సారలమ్మ ప్రాంగణంలోని క్రికెట్ గ్రౌండ్‌లో టోర్నమెంట్‌ను టాస్ వేయడం ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నాఫ్స్కాబ్ చైర్మన్ శ్రీ కొండూరు రవీందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, ఇటువంటి టోర్నమెంట్లు ప్రతిభను వెలికితీయడానికి మంచి వేదికలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట అగన్న, టి ఎస్ పి ఎస్ సి సభ్యులు డాక్టర్ ఎర్రవెల్లి చంద్రశేఖర్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ ఏ ఎం సి చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అలాగే ఉమ్మడి



కరీంనగర్ జిల్లా మాజీ కో-ఆప్షన్ మెంబర్ సర్వర్, మాజీ ఏ ఎం సి చైర్మన్లు యాది మల్లేష్, శీలం జనాభాయ్, మహిళా నాయకురాలు కుర్ర సావిత్రి, సర్పంచ్ మట్టా వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు చిగురు నరేష్, మాజీ సర్పంచ్‌లు మరియు ఇతర నాయకులు, యువకులు, గ్రామస్థులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ టోర్నమెంట్ ద్వారా మండల స్థాయి యువతకు తమ ప్రతిభను చాటుకునే మంచి అవకాశం లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావర ణంలో కొనసాగింది.

## పుష్కరాల ఘాట్లకు వెళ్లే రోడ్లను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని పుష్కర ఘాటు వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలి

ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ -10 ప్రజా జ్యోతి; పుష్కరాల ఘాట్లకు వెళ్లే రోడ్లను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని★జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష★ అన్నారు. శుక్రవారం ★జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఇంజనీరింగ్ చీఫ్ మోహన్ నాయక్★తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారు లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ , జిల్లాలోని మంథని, గోలివాడ గోదావరిఖని పుష్కర ఘాట్లకు వెళ్లే రహదారులను నిర్ణీత సమయంలో గా పూర్తి చేయాలని, పుష్కరాల సమయంలో గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర వద్ద రోజుకు 30 వేల మంది భక్తులు వస్తారనే అంచనా
తో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర వద్ద 50 శాతం వరకు శాశ్వత పనులు పూర్తయ్యాయని, అక్కడ స్నానాల ఘాట్, కళ్యాణ కట్ట, పిండ ప్రధానం చేసే స్థలం ఏర్పాటు పనులు రోజుకు లక్ష మంది భక్తులు వచ్చిన తట్టుకునేలా చేపట్టాలన్నారు. సుందిళ్ల గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద రోడ్ల మరమ్మత్తు పనులు, బ్యారెజీ వద్ద రోడ్డు డబుల్ లైన్ చేయాలన్నారు. మంథని గౌతమేశ్వర ఆలయం వద్ద గోదావరి పుష్కరాల సమయంలో రోజుకు రెండు లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని , ఇక్కడ సురబండేశ్వర్ స్వామి టెంపుల్ నుండి శివాలయం వరకు ఉన్న ఘాట్ వద్ద ఇన్ & ఔట్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. మంథని పట్టణంలోని అన్ని దేవాలయాలకు అంతర్గత రోడ్లు నిర్మించాలని, పుష్కర ఘాటు వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారు లకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఇఇ బావ్ సింగ్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## లింగన్నపేట గంభీరావుపేట మధ్యలో గల బ్రిడ్జిని త్వరతగాతిన పూర్తి చేయాలి

-బిజెపి నాయకుల ధర్నా రాస్తారోకో

గంభీరావుపేట ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మాణం లో ఎమ్మెల్యే కేటీఆర్, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ శుక్రవారం రోజున ధర్నా నిర్వహించారు. మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ, బ్రిడ్జి నిర్మాణం అనేది సిరిసిల్ల జిల్లాలో మారుమూలన మండలమైన గంభీరావుపేట మూడు జిల్లాలను ప్రధాన రహదారి అయినా గంభీరావుపేట లింగన్నపేట హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంలో స్థానిక ఎమ్మెల్యే కేటి రామారావు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుంది అని, సంవత్సరాలుగా



పనులు ఆలస్యం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని,వర్షం వరదల ప్రభావంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి విద్యార్థులకు రైతులకు వ్యాపారులు వాహనదారు తీవ్రంగా నష్టపో తున్నారు.స్థానిక ఎమ్మెల్యే రామారావు ప్రజల సమస్యల పట్ల నియోజకవర్గ అభివృద్ధి పట్ల పట్టించుకోకుండా కేవలం మాటలకే పరిమితమై 10 సంవత్సరాలు నియోజకవర్గ అభివృద్ధిలో తన బాధ్యత రాహిత్యం కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తుంది అని అన్నారు. బ్రిడ్జ్ నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రజల ప్రక్షాళన ప్రశ్నిస్తూనే పెద్ద ఎత్తున రాస్తారోకాలు ధర్నాలు చేస్తామని, ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాసిద్ హుస్సేన్ మండల ప్రధాన కార్యదర్శిలు మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ ఉపాధ్యక్షులు మోహన్ నర్సింలు రాజు సీనియర్ నాయకులు డాక్టర్ సత్యనారా యణ శ్రీనివాస్ దేవేందర్ గౌడ్ దేవేందర్ యాదవ్ రాకేష్ , ఎం . శ్రీనివాస్ తిరుపతి దుర్గేష్ ఓ ఎల్లం రవీందర్ నాయక్ రాజు నరేష్ ఓ రాజు శ్రీనివాస్ చారి రాజు నరేష్ ఎల్లం గణేష్ శ్రీనివాస్ దేవేందర్ సుర రమేష్ ఎల్లం నాయకులు పాల్గొన్నారు.

## కురుమపల్లి గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహణ

పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి; పెద్దపల్లి జిల్లా రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కురుమపల్లి గ్రామపంచాయతీలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు.



జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రామ్ అధికారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ గొర్రె లక్ష్మి రాజలింగు, ఉప సర్పంచ్ అశోక్, గ్రామ కార్యదర్శి రజిత కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి చెందిన ఐసీటీసీ కౌన్సిలర్ జి. శంకర్ హెచ్ఐవి, హెచ్‌బిఎస్ ఏజీ తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం వైద్య సిబ్బంది 55 మందికి బీపీ, షుగర్ పరీక్షలతో పాటు హెచ్ఐవి, హెచ్‌బిఎస్ ఏజీ, సిఫిలిస్ తదితర రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ దీన, ఏఎన్ఎం రజని, ఆశ కార్యకర్త లత, ల్యాబ్ టెక్నీషియన్లు శివ, లలిత, సంపూర్ణ సురక్ష సిబ్బంది స్వప్న, శ్యామలతో పాటు గ్రామ యువతీ యువకులు పాల్గొన్నారు.

## పుస్తె మట్టెలపంపిణీ

గంభీరావుపేట ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి); గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున కరీంనగర్ డైరీ పాల కేంద్రం ఆధ్వర్యంలోపుస్తెమట్టలు, ముత్యాల వనజ-పోచిరెడ్డి, దంపతుల కూతురు చందనారెడ్డి వివాహం ఈరోజు ఉన్నందున కరీంనగర్ డైరీ పాల కేంద్రంలో సభ్యుడిగా ఉన్నందున వారి వివాహముకు పాలకేంద్రం తరపున పుస్తె మట్టెలు పాల కేంద్రం చైర్మన్ గంట రమేష్ ఆధ్వర్యంలోపంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో పాల కేంద్రం సభ్యులు గుడి కాడి ముత్యంరావు, లక్కిరెడ్డి సుభాష్ రెడ్డి, గంట శ్రీనివాస్, కొంకట్ నరసింహులు, బోయిన గారి లింగం, కోటయ్య గారి రాజేందర్ రెడ్డి, గోగురాములు, చల్లాపురం దేవయ్య, తోపాటు పలువురు పాలకేంద్రం సభ్యులు పాల్గొన్నారు.



# పోలీస్ అమర వీరుల త్యాగాలు వృధా కావు

– మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు






**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 25 :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అమర వీరుల త్యాగాలు ఎప్పటికీ వృధా కావు. పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, సేవా కార్యక్రమాల్లో కూడా ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో, ఆర్మ్డ్ రిజర్వ్ మరియు స్థానిక పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ రక్తనిధి సహకారంతో, జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్‌లో ఈ రక్తదాన శిబిరం నిర్వహించబడింది. పోలీస్ అధికారులు, సిబ్బంది, మరియు యువత స్ఫూర్తిదాయకంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ మరియు అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ , రక్తదానం చేసిన సిబ్బందిని వ్యక్తిగతంగా కలుసుకుని అభినందించారు. అలాగే వారికి పండ్లు మరియు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రక్తదానం ద్వారా మనం ప్రాణాలను కాపాడగలం. రక్తదానంపై ఉన్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు ముందుకు రావాలి. పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఏఆర్ డీఎస్పీ రంగ నాయక్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, మెదక్ టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేష్, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, నిమ్స్ హాస్పిటల్ సిబ్బంది, రెడ్ క్రాస్ సభ్యులు మరియు స్థానిక యువత పాల్గొన్నారు.

## బాలకవి పోతురాజుకు
# శ్రీచంద్ర పదివేల రూపాయల సహాయం




**సత్తుపల్లి ఏప్రియల్10(ప్రజా జ్యోతి)** పేదరికంలో పుట్టినప్పటికి తన సృజనాత్మకతతో 'నాన్నే నాహీరో',కథల పుస్తకాన్ని రాసిన బాలకవి సత్తుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్ధి ఆవుల పోతురాజు కు శ్రీవిద్యా నికేతన్ వ్యవస్థాప కులు,ఎన్నారై శ్రీచంద్ర అమెరికా నుండి పదివేల రూపాయల ఆర్ధిక సహాయం అందజేసారు. గురువారం రాత్రి సత్తుపల్లి శ్రీవిద్యా నికేతన్ పాఠశాలలో జరిగిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ ఈఓ జమలాపురం భవానీ శంకర్ అభినందన కార్యక్రమంలో,ఈ ఆర్ధిక సహాయాన్ని భవానీ శంకర్ అందచేసారు.ఐఏఎస్ గా పదోన్నతి పొందిన భవాని శంకర్ తొలిసారిగా సత్తుపల్లి వచ్చిన సందర్భంగా ,సత్తుపల్లి లో అభినందన కార్యక్రమం నిర్వహించారు. జి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భవానీ శంకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, చదువుతో పాటు మానసిక వికాసాన్ని పెంచుకోవాలని చెబుతూ పలు సూచనలు చేసారు.ఉన్నదానితో సంతృప్తి పడకుండా,ఉన్నత స్థానానికి ఎదగాలని హితవు చెప్పారు. సత్తుపల్లి మండల విద్యాధికారి రాజేశ్వరరావు మాట్లాడుతూ డిప్యూటీ తహశీల్దారు స్థాయి నుండి ఐఏఎస్ స్థాయికి ఎదిగిన భవానీ శంకర్ నేటి తరానికి మార్గదర్శిగా నిలిచారని అన్నారు.ఈ సందర్భంగా భవానీ శంకర్ ను సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత డి.ఇ.దాసరి వెంకటరామిరెడ్డి, ప్రైవేటు విద్యా సంస్థల జిల్లా నాయకులు నాయుడు వెంకటేశ్వరరావు, పసుపులేటి నాగేశ్వరరావు, బెజవాడ శ్రీనివాసరావు, చీకటి శ్రీనివాసరావు, పాఠశాల నిర్వాహకులు రాంబాబు, గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను
# సద్వినియోగం చేసుకోండి: కాకర్ల రేవతి



**సత్తుపల్లి ఏప్రియల్10 (ప్రజా జ్యోతి)** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గంగారం సర్పంచ్ కాకర్ల రేవతి అన్నారు. శుక్రవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, గంగారం యువనేత,అభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ఆదేశాల మేరకు ప్రారంభించామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వం అందించే మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి 2389, బి గ్రేడ్ ధాన్యానికి 2369 ప్రకటిస్తుందని, నేరుగా రైతు అకౌంట్లోనే డబ్బులు జమవుతాయి,కాబట్టి ప్రతి ఒక్క రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్మి అభివృద్ధి చెందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, సొసైటీ సీఈవో మో వెంకటేశ్వరరావు, వార్డు మెంబర్లు,సొసైటీ డైరెక్టర్లు, గ్రామ పెద్దలు,రైతులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు
# మజ్జిగ పంపిణీ చేసిన సర్పంచ్: పోదిలి



**సత్తుపల్లి ఏప్రిల్10(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తుండగా,వారి పనిని కాకర్లపల్లి సర్పంచ్ పోదిలి మారేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. ఎండలు తీవ్రంగా ఉన్నా పనిచేస్తున్నారని, వారందరికీ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వడదెబ్బ తగలకుండా హెల్త్ కిట్,టెంట్ ఏర్పాటుచేసినారు. ఎండ వేడిమి తగలకుండా పని గంటలు తగ్గకుండా, ముందుగా వచ్చి పని చేసుకోవాలని ఎవరికీ ఎటువంటి ఇబ్బంది ఉన్నా, వెంటనే అప్రమత్తం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ అసిస్టెంట్ శ్రీనివాసరావు ఏఎన్ఎం,ఆశా వర్కర్, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

# 32 కేవీ నిర్మాణ పనులను అడ్డుకున్న గ్రామస్తులు

– సింగరేణి వసతి గృహాలకు తమ గ్రామం మీదుగా 32 కెవి విద్యుత్ పనులు నిర్వహించవద్దని
– గ్రామస్తుల ఆందోళన
– సామాన్య కులాల ప్రజల నివాస స్థలాలను సింగరేణి యాజమాన్యం టార్గెట్ చేస్తుందని ఆరోపణ



**సత్తుపల్లి ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో ఏర్పాటు చేసిన సింగరేణి ఉన్నత అధికారుల వసతి గ్రహాలకు ఆ గ్రామం లోని అంబేద్కర్ నగర్,బీసీ కాలనీ మీదుగా 32 కెవి విద్యుత్ లైన్ ఏర్పాటు నిర్మాణం పనులను కాలనీవాసులు అడ్డగించారు. కరెంట్ స్తంభాల నిర్మాణానికి చెందిన కాంక్రీట్ పనులను ఆపాలని ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం,సామాన్య కులాలకు చెందిన తమపై కక్ష కట్టిందని, తమ నివాస గృహాలను టార్గెట్ చేసి తమ కార్యకలాపాలు కొనసాగిస్తుందని ఆరోపించారు. సింగరేణి వసతిగృహాలకు కిష్టారం గ్రామం మీదుగా నిర్వహిస్తున్న 32 కె.వి విద్యుత్ లైన్ ను గ్రామసభ నిర్వహించి వ్యతిరేకించినప్పటికీ సింగరేణి యాజమాన్యం ద్వంద చర్యలకు పాల్పడి, దిశను మార్చి తమ కాలనీ మీదుగా నిర్మిస్తున్నారని బీసీ కాలనీవాసులు ఆరోపించారు. గతంలో సింగరేణి యాజమాన్యం తమ కాలనీకి అతి సమీపాన ప్రజాభిప్రాయ సేకరణతో పని లేకుండా శైలో బంకర్ నిర్మించి అంబేద్కర్ నగర్, బీసీ కాలనీ ప్రజల ప్రాణాలు పోవడానికి కారణమైందని, ఈ విషయంపై పలుమార్లు నిరసనలు చేపట్టినప్పటికీ సింగరేణి యాజమాన్యం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రస్తుతం కిష్టారం గ్రామంలో సింగరేణి అధికారులకు ఏర్పాటు చేసిన విలాసవంతమైన వసతి గృహాలకు అధిక సామర్థ్యం కలిగిన విద్యుత్ తీయగలను తమ నివాస గృహాల మీదుగా నిర్మిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శైలో బంకర్ కాలుష్యంతో ఇబ్బంది పడుతున్న తమను సింగరేణి యాజమాన్యం విద్యుత్ తీవ్రతకు గురిచేయడానికి సన్నాహాలు చేపట్టిందని దూయబట్టారు. తమ కాలనీ మీదుగా నిర్మిస్తున్న 32 కె.వి విద్యుత్ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేసి, దిశ మార్చుకొని తమ పనులను కొనసాగించుకోవాలని, సింగరేణి యాజమాన్యానికి కాలనీవాసులు సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్త సాంబయ్య,కిష్టపాటి కోటిరెడ్డి, జాన్ బి,చంద్రం, కండే సత్యం, నారాయణ, అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా రైతులు
# పండించిన ప్రతి గింజ కొనుగోలు

– రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
– రైతు భరోసా క్రింద ప్రతి ఎకరానికి పన్నెండు వేలు ఇస్తున్నాం
– రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 లక్షల 80 వేల మంది రైతులకు కొత్త పాస్ పుస్తకాలు
– ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో, ప్యాక్స్ గోడౌన్ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్





**పాలేరు ఆర్.సి ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం కూసుమంచి మండలంలో పర్యటించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా వెంకటాపురం గ్రామంలో దేపంగి శ్రీకాంత్, వీరకుమారి దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చేగొమ్మ గ్రామంలో ఒక కోటి 52 లక్షలతో నిర్మించిన 2 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోడౌన్ లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి ప్రజా ప్రభుత్వంలో గడిచిన రెండు సంవత్సరాల మూడు నెలల్లో అన్ని వర్గాల వారికి, రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులను రాజు చేసే కార్యక్రమంలో భాగంగా రైతుల సంక్షేమంతో పాటు వారి అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే అన్న మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు 20 వేల 670 కోట్లు రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేశామని మంత్రి తెలిపారు. రైతు భరోసా ద్వారా ప్రతి పంటకు ఎకరానికి 6 వేల రూపాయలు చొప్పున సంవత్సరానికి 12 వేలు ఇస్తున్నామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు అదనంగా 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని,సన్న వడ్లను ఇతర ప్రాంతాలకు పంపకుండా పట్టించి పేదలకు సన్న బియ్యం అందిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొన్నామని, ఇకముందు కూడా కొంటామని, కొన్న వారం రోజుల్లోగా రైతుల ఖాతాల్లో ప్రజా ప్రభుత్వం డబ్బులు జమ చేస్తున్నదని తెలిపారు. రైతులు పండించిన పంట నిల్వ ఉంచాలంటే వాటికి గోదాముల అవసరమున్నదని, సొసైటీ ద్వారా వెయ్యి మెట్రిక్ టన్నుల కెపాసిటీతో రెండు గోదాములు చేగొమ్మలో నిర్మించుకొని నేడు ప్రారంభించుకున్నామని తెలిపారు. రైతులకు భరోసాగా భూ భారతి తీసుకొచ్చి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 లక్షల 80 వేల మందికి కొత్త పాసు పుస్తకాలను అందజేశామని, ప్రతి అంగుళాన్ని సర్వే చేసి రైతుల పాసు పుస్తకంలో భూమి సర్వే మ్యాప్ ను ప్రింట్ చేసి భవిష్యత్ లో భూమి పంచాయతీలు రాకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లను రాబోయే కొద్ది రోజుల్లోనే ఇస్తామని, మూడు, నాలుగో విడతలలో కూడా అర్హులైన పేదవాళ్లకు ఇందిరమ్మ ఇళ్లలు ఇస్తామని తెలిపారు. ప్రతి సోమవారం కట్టిన ఇంటి లెవెల్ కు అనుగుణంగా డబ్బులు జమ చేస్తున్నామన్నారు. రైతులు, ఆడబిడ్డలు ఆత్మ గౌరవంతో బతికేలా, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు, ప్రతి వర్గాన్ని ప్రభుత్వం ఆదుకుంటూ, భవిష్యత్తులో మరింత అండగా ఉంటుందని తెలిపారు. చేగొమ్మ గ్రామస్తులు కోరిన విధంగా కొండాపురం రోడ్డును రాబోయే వర్షాకాలం లోపు పూర్తి చేయిస్తానని తెలిపారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్మించుకున్న రెండు గోదాములు నేడు మంత్రివర్యుల చేతుల మీదుగా ప్రారంభించుకున్నందుకు సంతోషం వ్యక్తం చేసారు. 2 గోదాములు ప్రారంభించుకోవడంతో రెండు వేల మెట్రిక్ టన్నుల స్టోరేజ్ కెపాసిటీ జిల్లాలో పెరిగి, జిల్లాలో పండించిన పంటకు స్టోరేజ్ వెసలుబాటు వచ్చిందని, వేరే జిల్లాలపై ఆధారపడకుండా సీజన్ కు ముందు గోదాములు అందుబాటులోకి తీసుకొని వచ్చామని అన్నారు. పంట కోతల ఆధారంగా ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేసి, ధాన్యం కొనుగోళ్లు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసే విధంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, డిసిఓ గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ, వివిధ గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి వద్దు ఆరోగ్యం ముద్దు

– యువత జీవితాలు సస్యశ్యామలంగా ఉండాలంటే డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి
– సీఐ అశోక్ రెడ్డి



**అశ్వాపురం, ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని యువత ఆరోగ్యం, భద్రత నిమిత్తం భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గంజాయి, డ్రగ్స్ పై కఠిన చర్యలు తీసుకోవడానికి పోలీస్ శాఖ సిబ్బంది సిద్ధంగా ఉంది డ్రగ్స్ దుర్వినియోగం ఒక తీవ్రమైన సామాజిక సమస్య మారింది. డ్రగ్, గంజాయి మహమ్మార్లు యువత జీవితాలను అగాధంలోకి నెట్టి వేస్తున్నాయి. యువత జీవితాలను నాశనం చేస్తుంది అది కాకుండా కుటుంబాలను రోడ్లమీదకి తీసుకొచ్చి వాళ్ళని అభాగ్యులను చేస్తుంది. ఈ మహమ్మారి యొక్క మత్తు వల్ల వాళ్ల దృష్టి నేరాల వైపు, దొంగతనం వైపు వెళుతూ వారు బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. దీనిపై మండల అధికారులు స్పందించి మండల ప్రజలకు సురక్షితమైన, డ్రగ్స్ రహిత వాతావరణాన్ని కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యాలలో ఒకటని గంజాయి లాంటి మహమ్మారి నుండి మన ఊరిని, యువత భవిష్యత్తుని కాపాడేందుకు గంజాయి వినియోగం లాంటి కార్యకలాపాలను గుర్తించి పూర్తిగా అరికట్టడానికి ప్రజల సహకారం ఎంతో అవసరం. బాధ్యత గల పౌరులు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు మరియు ప్రజాప్రతినిధులు సమాజాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషించగలరు. అందువల్ల అశ్వాపురం మండల పోలీస్ శాఖ ప్రజలందరినీ గంజాయి వినియోగదారులు లేదా సరఫరా చేసే వ్యక్తుల గురించి విశ్వసనీయ సమాచారం అందించాలని కోరుతోంది. పోలీసులకు చర్యలు తీసుకునేందుకు ఉపయోగపడే సమాచారాన్ని అందించిన వారికి మంచి బహుమతి ఇవ్వబడుతుంది. సమాచారం ఇచ్చే వ్యక్తి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి.ప్రజలు తమ సమాచారం ఈ ప్రత్యేక మొబైల్ నంబర్ ద్వారా అందించవచ్చు: 87126 82093 ఠి.మీ చిన్న సమాచారం ఒక పెద్ద మార్పును తీసుకురాగలదు. మన యువతను కలిసి అశ్వాపురం మండలాన్ని పూర్తిగా డ్రగ్స్ రహిత మండలంగా కాపాడుకుందాం మార్చుకుందాం. ఇట్లు అశ్వాపురం పోలీస్ శాఖ.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు
# ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలి
## ఏఐటీయూసీ పిలుపు




**చుంచుపల్లి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు తమ వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత సహా సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెం కార్పొరేట్ హెడ్ ఆఫీస్, నర్స్ క్వార్టర్స్, బాబు క్యాంపు తదితర ప్రాంతాల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు యర్రగాని కృష్ణయ్య, కే.డబ్ల్యూ. కృష్ణ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనాల జీవోలను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఈఎస్ఐ అమలులో సింగరేణి యాజమాన్యం జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం పరిధిలోని కార్మికులకు బి కేటగిరి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12 సమ్మెకు విధించిన పెనాల్టీపై ఏఐటీయూసీ నాయకులు సీఎండీని కలవగా సానుకూల స్పందన లభించినట్లు తెలిపారు. అలాగే వేసవి నేపథ్యంలో ఈ నెల 15 నుంచి పని వేళలను మార్చనున్నట్లు పేర్కొన్నారు. ఇదే సందర్భంలో హెడ్ ఆఫీస్‌లో పనిచేస్తున్న ఆఫీస్ అటెండర్లకు కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ఎం. వెంకటేష్‌ను ఇన్‌చార్జిగా, ఎం. శారదను మహిళా ఇన్‌చార్జిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పలువురు యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

టాస్క్ ఫోర్స్ దాడుల్లో 12 క్వింటాళ్లు సీజ్, ఒకరు అరెస్ట్..

పరకాల ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి): హనుమకొండ జిల్లా పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్ ఫోర్స్ పోలీసులు అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు నాగారం గ్రామంలో



దాడులు నిర్వహించిన టాస్క్ ఫోర్స్ బృందం జలిగపు మహేందర్ ఇంటిలో తనిఖీలు చేపట్టింది. తనిఖీల్లో భాగంగా అక్రమంగా నిల్వ ఉంచిన 26 సంచుల పిడిఎస్ బియ్యం (12 క్వింటాళ్లు) స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన బియ్యం విలువ సుమారు రూ.42 వేలుగా అధికారులు అంచనా వేశారు. ఈ ఘటనలో నిందితుడు జలిగపు మహేందర్ ను అదుపులోకి తీసుకుని, స్వాధీనం చేసుకున్న బియ్యం పరకాల పోలీసులకు అప్పగించారు. ఈ దాడుల్లో ఏసీపీ మధుసూదన్, ఇన్స్పెక్టర్ ఎస్. రాజు, ఆర్ఎస్ఐ ఓ. భాను ప్రకాష్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# డీజీపీ ఎదుట లొంగిపోయిన కేశాలు

మొదటిపేజీ తరువాయి..

బంగారంతో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసినట్లు చెప్పారు. 36 తుపాకులు, ఐదు ఏకే 47లు, నాలుగు ఎస్ఎల్ఆర్లు, 1,007 తూటాలతో పోలీసులు ముందు మావోలు లొంగిపోయినట్లు పేర్కొన్నారు. అలాగే 800 గ్రాముల బంగారం సైతం అప్పగించినట్లు వెల్లడించారు. వీరి లొంగుబాటుతో అత్యంత కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పూర్తిగా కనుమరుగైనట్లు డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. గత ఏడాదిన్నర




కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా డీజీపీ ఎదుట లొంగిపోయారు. వీరిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ కేశాలు కూడా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కూంబింగ్ పెరగడంతో మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయించారు. లొంగిపోయిన వారిలో ఒక్కరు మాత్రమే తెలంగాణకు చెందివారు కాగా.. ఎక్కువమంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే. 'లొంగిపోయిన వారికి పునరావాస ప్యాకేజీ కింద రూ.1.93 కోట్లు అందజేస్తున్నాం. సీఎం ఆదేశాల మేరకు ఆరోగ్యకార్డులు అందజేస్తాం. తెలంగాణకు చెందిన వాళ్లు సెంట్రల్ కమిటీలో 11 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరున్నారు. స్టేట్ కమిటీలో తెలంగాణ వాళ్లు 24 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరే ఉన్నారు. వాళ్లు కూడా లొంగిపోవాలని పిలుపునిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు.

## కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

హైదరాబాద్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): కాళేశ్వరాన్ని వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండున్నరేళ్లు దారుణంగా వ్యవహరించి పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ న ఇర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదని అన్నారు. హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ..కమిషన్ల కోసమే ఇప్పుడు కాళేశ్వరానికి మరమ్మతులు అంటున్నారని మండిపడ్డారు. మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీలో తీవ్రమైన అవినీతి జరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌కు నష్టం చేయవద్దని కోరారు. అలాగే జీహెచ్ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. అనేక గ్రామాలు జీహెచ్ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచ్ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. హెచ్ఎండీఏకు ఛైర్మన్‌గా, వైస్ ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గుర్తు చేశారు. 2017 నుంచి 2021 వరకు 480 కోట్ల రూపాయల పనులను నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మరో 1,140 కోట్ల రూపాయలను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు. ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని.. కానీ నామినేషన్ పద్ధతిలో ఇలాంటి లాభం లేకపోవడం అవినీతికి దారితీస్తోందని ఆరోపించారు. నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న 6 వేల మంది స్కిల్డ్ లేబర్‌కు 23,800 రూపాయలు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని.. తర్వాత ఏమైందో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక కూడా కొనసాగిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఆరోపణలు చేసిన రేవంత్ దీనిని ఎలా కొనసాగిస్తారని అన్నారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌పై ముఖ్యమంత్రి దృష్టి పెడుతున్నారని.. సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టు మాత్రమే పనులు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. జీహెచ్ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యానించారు.

# మైనర్ పై ప్రేమ పేరిట వేధింపులు

## వేధింపులు తాళలేక విద్యార్థిని ఆత్మహత్య

అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి) ప్రేమ పేరుతో ఓ యువకుడు విద్యార్థిని వేధింపులకు గురి చేయడంతో ఆ యువకుడి వేధింపులు తాళలేక యువతి ఆత్మహత్య



చేసుకున్న సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం కుంట్లూరు గ్రామం వై జంక్షన్ లో నివసిస్తున్న నెమలి తోక కేశవకు రితిక(15) అనే కుమార్తె, కుమారుడు ఉన్నారు. రితిక కుంట్లూరులోని లయోలా పాఠశాలలో పదవ తరగతి చదువుతోంది. తన క్లాసులో ఉన్న మరో విద్యార్థి వినయ్ తనను ప్రేమించాలంటూ లేని పక్షంలో నీ అంతు చూస్తానంటూ తరచుగా వెంటాడి వేధించడమే కాకుండా ఇంస్టాగ్రామ్ వాట్సాప్ లలో మెసేజ్లు పెడుతున్నాడు. సదరు విద్యార్థిని ఎన్నిసార్లు తిరస్కరించిన పట్టించుకోకుండా విద్యార్థిని వేధింపులకు గురి చేయడంతో తట్టుకోలేని ఆమె గురువారం మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమయంలో కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో రితిక తమ ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. వాళ్ల పిల్లలు ఈ విషయాన్ని బయట ఉన్న రితిక తండ్రి కేశవ్ కు ఫోన్లో



సమాచారం అందించగా ఆయన సాయంత్రం ఏడు గంటలకు ఇంటికి చేరుకొని చూడగా తన కూతురు అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లుగా గుర్తించాడు.పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వారి స్వగ్రామమైన నాగార్జునసాగర్ కు తీసుకువెళ్లడం జరిగింది. నెమలి తోకల కేశవ్ ఫిర్యాదు మేరకు నిందితుడు వినయ్ పై ఫోక్సో కేసు,ఆత్మహత్యకు ప్రేరేపించిన వాటిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పోలీసుల దర్యాప్తులో మృతురాలు ప్రీతికను ఏ విధంగా వేధింపులకు పాల్పడ్డాడు, ఇంస్టాగ్రామ్ వాట్సాప్ లో పంపించిన సందేశాలు ఏమిటి, అనే విషయాలు వెలుగులోకి వస్తాయని ఆయన తెలిపారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అరుణ్ కుమార్ ఈ కేసు పై దర్యాప్తు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రేమ పేరుతో అమ్మాయిలను వేధిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ హెచ్చరించారు.

## పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం

మొదటిపేజీ తరువాయి..

కూసినా భవిష్యత్తు లో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉ న్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌ సింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో 1.52 కోట్లతో నిర్మించిన ప్యాక్స్ గోదాములను ప్రారంభించారు. అలాగే మండలంలో 191 మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 58.58 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలిన ఈ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే రూ. 20,670 కోట్ల మేర రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించామని ఏడాదికి ఎకరానికి రూ. 12 వేలు అందిస్తూ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త గా 3.80 లక్షల మందికి పాస్ పుస్తకాలను అందజేశామన్నారు. ధరణి తో రైతులు ఇబ్బందులు పడ్డారని దాన్ని బంగాళాఖాతంలో వేసి భూ భారతి తీసుకొచ్చామని తెలిపారు. అనంతరం వెంకటాపురంలో దేపంగి శ్రీకాంత్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.

# నేడు ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు

మొదటిపేజీ తరువాయి..

సెలవు ప్రకటించారు. దుకాణాలు మూతపడ్డాయి. తమ మధ్యవర్తిత్వంతోనే రెండు వారాల పాటు కాల్పుల విరమణ జరిగిందని చెప్పిన పాకిస్థాన్ (ఖజీతిబబిజీని).. ఇప్పుడు ఇరుదేశాల మధ్య



శాంతిచర్చలకు ఆతిథ్యం ఇస్తోంది. ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ నేతృత్వంలోని బృందం అమెరికా తరఫున చర్చల్లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఇక ఇరాన్ వైపు నుంచి విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ ఘాలిబాఫ్ పాక్ బయల్దేరారంటూ అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ వార్తలను ఇరాన్ ఖండించింది. వారిద్దరూ తమ రాజధాని టెహ్రాన్‌లోనే ఉన్నారని చెప్పింది. ఒకవేళ చర్చలంటూ జరిగితే.. హర్మూజ్‌పై నియంత్రణ, తమ దేశంపై ఉన్న ఆంక్షల నుంచి ఉపశమనం, తన మిత్రపక్షాలపై దాడులు చేయకూడదంటూ 10 పాయింట్ల డిమాండ్ల పైనే ఇరాన్ పట్టుబట్టే అవకాశం ఉంది. ఇక, లెబనాన్‌లోని ఇరాన్ మిత్రపక్షం హెజ్‌బొల్లా గ్రూప్‌పై ఇజ్రాయెల్ దాడులు మాత్రం ఆగడం లేదు. సీజ్‌÷ర్ ప్రకటన తర్వాతే అక్కడ మారణహోమం సృష్టించింది. అమెరికా–ఇరాన్ మధ్య ఉన్న అపనమ్మకం, ఇజ్రాయెల్ దూకుడు కారణంగా ఈ చర్చల్లో పురోగతిని ఆశించలేమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు

హైదరాబాద్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): గత ప్రభుత్వ నాయకులకు సరైన ఆలోచన, అవగాహన లేక రాష్ట్రానికి తీవ్ర నష్టం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. నీళ్లు లేని చోట మాత్రం పదేళ్లలో అనేక ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. కాళేశ్వరం ఇందుకు నిదర్శనమని అన్నారు. పలమూరులో పదేళ్లుగా ఒక్క పని చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ధనిక రాష్ట్రం అప్పగిస్తే, రూ.8 లక్షల కోట్లు ఎందుకు అప్పు చేశారని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు కాలువలకు ఇంకా అనుమతే రాలేదన్న జూపల్లి.. పాలమూరు ప్రాజెక్టుపై రాజకీయాలు చేస్తోంది మీరా? మేమా? అని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టును 80శాతం పూర్తి చేశామని అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. అబద్దాలతోనే పాలన చేశారని, ప్రజలను మోసం చేశారని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని హరీశ్‌రావు చెబుతున్న మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. రూ.80 వేల కోట్ల అంచనా వ్యయం ఉన్న ప్రాజెక్టులో కేవలం రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు ఎలా పూర్తి చేశారని నిలదీశారు. కనీసం కాలువల నిర్మాణం పూర్తి చేయలేదని, భూసేకరణ చేపట్టలేదని, పరిపాలనా అనుమతులు కూడా లేవని విమర్శించారు. ఎన్నికల ముందు హడావుడిగా పంపులు ఆన్ చేసి ప్రజలను వంచించారు తప్ప, ఒక్క ఎకరాకైనా నీళు ఇచ్చారా? అని ప్రశ్నించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరుపై రూ. 7 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రూ. 8,300 కోట్లు వెచ్చించాయని గుర్తు చేశారు. గొల్లపల్లి రిజర్వాయర్ భూసేకరణలో భాగంగా 2.5 శాతం మంది రైతులకు మాత్రమే నష్టం వాటిల్లుతోందనని... కానీ 97.5 శాతం మంది రైతులకు ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు.

## హెచ్ఐవి రక్తం ఎక్కించిన ఘటన లో ఆత్మహత్య చేసుకున్న యువతి

హైదరాబాద్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): ప్రేమించిన అమ్మాయికి హెచ్ఐవీ రక్తం ఎక్కించిన ఘటనలో సదరు యువతి రమణి(23) ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. మేడ్చల్ జిల్లా అన్నోజిగూడ రాజీవ్ గృహకల్పలోని తమ ఇంట్లో రమణి ఆత్మహత్యకు పాల్పడింది. పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన రమణి.. ఎదులాబాద్‌లోని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతోంది. అయితే, సమీప బంధువైన మనోహర్‌తో ఆమెకు నిశ్చితార్థం చేశారు కుటుంబసభ్యులు. పెళ్లికి అంతా సిద్ధమైన తర్వాత వైద్య పరీక్షల్లో అతనికి ఎయిడ్స్ ఉందని తేలింది. దీంతో యువతి కుటుంబసభ్యులు మనోహర్‌తో పెళ్లికి నిరాకరించారు. ఇది మనసులో పెట్టుకున్న నిందితుడు తనను వివాహం చేసుకోవాలని రమణిని పలుమార్లు బలవంతం చేశాడు. ఆమె ఒప్పుకోక పోవడంతో ఈ ఏడాది మార్చి 11న ఇంట్లో యువతి ఒంటరిగా ఉన్న సమయంలో వచ్చి బలవంతంగా హెచ్ఐవీ రక్తాన్ని ఎక్కించాడు. అనంతరం మనోహర్ అక్కడ్నుంచి పారిపోయాడు. బాధిత యువతి విషయాన్ని కుటుంబసభ్యులకు చెప్పడంతో ఈ ఘటన సంచలనంగా మారింది. రమణి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## హరివంశ్ నారాయణ సింగ్‌కు మరో ఛాన్స్

మొదటిపేజీ తరువాయి..

కృషి చేసిన 12 మందిని రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేస్తారు. హరివంశ్ తనకున్న సుదీర్ఘ జర్నలిజం అనుభవం, సామాజిక స్పృహతో ఈ కోటాలో ఎంపికయ్యారు. బిహార్ నుంచి జేడీయూ తరఫున ఎన్నికైన ఆయన సభ్యత్వ కాలం ఏప్రిల్ 9వ తేదీన ముగిసింది. సాధారణంగా పార్టీ కోటాలో సభ్యత్వం ముగిసిన తర్వాత తిరిగి పార్టీ టికెట్‌పైనే వస్తుంటారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలను ప్రత్యేకంగా గుర్తించి రాష్ట్రపతి కోటా ద్వారా నేరుగా సభకు పంపడం గమనార్హం. రాజ్యసభ 13వ డిప్యూటీ ఛైర్మన్‌గా ఆయన పనిచేసిన తీరు అమోఘం. క్లిష్టమైన బిల్లుల చర్చ సమయంలో సభలో గందరగోళం నెలకొన్నప్పుడు, ఆయన చూపిన ప్రతిభ, నిష్పక్షపాత నిర్ణయాలు అధికార, ప్రతిపక్షాల మన్ననలు పొందాయి. హరివంశ్ నారాయణ్ సింగ్‌ను మళ్లీ సభకు పంపడం వెనుక కేంద్ర ప్రభుత్వం కొన్ని కీలక వ్యూహాలను రచించినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎగువ సభలో ప్రతిపక్షాల బలం గణనీయంగా ఉ న్నప్పుడు, సభను సమర్థవంతంగా నడపగలిగే వ్యక్తుల అవసరం ప్రభుత్వానికి ఉంటుంది. హరివంశ్ ఆ విషయంలో ఇప్పటికే తన సత్తా చాటారు. తాజా నామినేషన్‌తో ఆయన మళ్లీ రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నికయ్యే అవకాశముంది. నామినేటెడ్ సభ్యుడిగా ఉంటూ ఈ బాధ్యతలు చేపడితే, అది సభకు మరింత గౌరవాన్ని తెస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సీనియర్ జర్నలిస్టుగా హరివంశ్‌కున్న విలువలు, రాజకీయాలకు అతీతంగా ఆయనకు ఉన్న ఆదరణ ప్రభుత్వానికి సానుకూల అంశమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాజకీయాల్లో హుందాతనం తగ్గుతున్న కాలంలో, హరివంశ్ నారాయణ్ సింగ్ వంటి సీనియర్ల సేవలను వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికి శు భపరిణామమని తెలిపారు. రంజన్ గొగొయ్ స్థానంలో ఓ అనుభవజ్ఞుడైన పార్లమెంటేరియన్ రావడం సభ గౌరవాన్ని మరింత పెంచుతుందనడంలో సందేహం లేదని పేర్కొన్నారు. హరివంశ్ నారాయణ్ సింగ్ మళ్లీ డిప్యూటీ ఛైర్మన్ బాధ్యతలు చేపడితే.. సభలో చర్చల నాణ్యత మరింత మెరుగుపడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## నేడు లేదా రేపు ఇంటర్ ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

చేసినప్పటికీ, పలు జాతీయ స్థాయి నివేదికల ప్రకారం ఒక రోజు ముందే అంటే ఏప్రిల్ 11న శనివారం కూడా ఫలితాలు వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 26 నుంచి మార్చి 18 వరకు జరిగిన వార్షిక పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రథమ , ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఒకేసారి విడుదల చేసేందుకు బోర్డు అన్ని కసరత్తులు పూర్తి చేసింది. విద్యార్థులు తమ ఫలితాలను విడుదలైన వెంటనే అధికారిక వెబ్‌సైట్లలో హాల్ టికెట్ నంబర్‌ను నమోదు చేసి మార్కుల మెమోను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## ఆటోలో యువకుడి మృతదేహం

మొదటిపేజీ తరువాయి..

అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఉదయం సమయంలో అటుగా వెళ్తున్న ప్రయాణికులు ఆటోలో ఒక వ్యక్తి ఉరి వేసుకుని ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సూర్యాపేట జిల్లా పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల మండలం ఎంజీనగర్ తండా శివారులో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ఆటోలో ఓ యువకుడు విగతజీవిగా కనిపించడం కలకలం రేపింది. మృతుడిని రత్నావత్ మణి భార్గవ్‌గా గుర్తించారు. మృతుడు ఆటోలో ఉన్న ఇనుప రాడ్డుకు వేలాడుతూ కనిపించాడు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967